# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 29-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 316 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మన్మోహన్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలి

దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ ను కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించాలని తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అని కితాబిచ్చారు. ఏక మొత్తంలో రైతుల రుణాలు మాఫీ చేసిన ఘనత కూడా ఆయనదేనని చెప్పారు. ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు, ఆధార్ కార్డు తెచ్చింది ఆయనేనని తెలిపారు.

## నితీశ్ కుమార్ రెడ్డికి సునీల్ గవాస్కర్ కీలక సూచన

ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుంటున్నాడు. మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న బాక్సింగ్ డే టెస్ట్‌లో ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీశ్ 176 బంతుల్లో 105 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.ఇందులో పది ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి.



## చెస్ బోర్డును ప్రధాని మోదీకి కానుకగా ఇచ్చిన గుకేశ్

- ఇటీవల చెస్ లో ప్రపంచ విజేతగా అవతరించిన డి.గుకేశ్
- ఫైనల్లో చైనా గ్రాండ్ మాస్టర్ డింగ్ లిరెన్ పై అపూర్వ విజయం

- ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన గుకేశ్

న్యూఢిల్లీ,డిసెంబర్28,(నిజం చెపుతాం) తెలుగు మూలాలున్న చెన్నై చెస్ ప్లేయర్ డి.గుకేశ్ ఇటీవల వరల్డ్ చాంపియన్ షిప్ గెలుచుకోవడం తెలిసిందే. సింగపూర్ లో జరిగిన వరల్డ్ చెస్ చాంపియన్ షిప్ ఫైనల్లో డింగ్ లిరెన్ పై గుకేశ్ సాధించిన అద్భుత విజయంతో యావత్ భారతదేశం పులకించిపోయింది. 18 ఏళ్ల వయసుకే గుకేశ్ సాధించిన ఘనత చెస్ పండితులను సైతం సమ్మోహితులను చేసింది. కాగా, గుకేశ్ నేడు ఢిల్లీలో ప్రధాని మోదీని కలిశాడు. తాను వరల్డ్ టైటిల్ గెలుచుకునే క్రమంలో ఫైనల్లో ఆడిన చెస్ బోర్డును ప్రధానికి కానుకగా ఇచ్చాడు. దీనిపై ప్రధాని మోదీ సోషల్ మీడియాలో స్పందించారు. గుకేశ్ తో సంభాషణ అద్భుతంగా సాగింది. ఇవాళే కాదు, ఇంతకుముందు కూడా చాలాసార్లు అతడితో మాట్లాడాను. అయితే అతడిలో నాకు బాగా నచ్చే అంశాలు అతడి దృఢసంకల్పం, అంకితభావం. అతడి ఆత్మవిశ్వాసం నిజంగా స్ఫూర్తిదాయకం. కొన్నేళ్ల కిందటి ఓ వీడియోలో గుకేశ్ ఏం చెప్పాడో నాకు గుర్తుంది. తాను చిన్న వయసులోనే వరల్డ్ చాంపియన్ అవుతానని చెప్పాడు. తన స్వయంకృషితో దాన్ని సాధ్యం చేసి చూపించాడు.ఆత్మవిశ్వాసం మాత్రమే కాదు, అతడిలో వినయం, సంయమనం కూడా చూడొచ్చు. ప్రపంచ విజేతగా నిలిచిన సమయంలోనూ అతడు ఎంతో ప్రశాంతంగా ఉన్నాడు" అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.





## మన్మోహన్‌కు తుది వీడ్కోలు..

### ముగిసిన మాజీ ప్రధాని అంత్యక్రియలు

న్యూఢిల్లీ,డిసెంబర్28,(నిజం చెపుతాం) అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగమ్బోధ్ ఘాట్లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధనఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోది, లోక్సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి, కర్ణాటక సీఎం సిద్దరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్ బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్బీఐ గవర్నర్ వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు.

- మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరైన ద్రౌపది ముర్ము, మోదీ, అమిత్ షా
- నిగంబోధ్ ఘాట్ లో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు
- సిక్కు సంప్రదాయం ప్రకారం జరిగిన అంత్యక్రియలు
- పార్థివదేహం వద్ద కుటుంబ సభ్యుల ప్రార్థనలు



## హైడ్రా కూల్చివేతలు ఆగవు..

- మూసీ రివర్ ఫ్రంట్‌కు తమకు సంబంధం లేదని వెల్లడి
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ వివరాలను వెబ్ సైట్‌లో అందుబాటులోకి తెస్తామన్న హైడ్రా కమిషనర్

హైదరాబాద్,డిసెంబర్28,(నిజం చెపుతాం) హైడ్రా కూల్చివేతలు ఆగవని... చెరువుల ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించిన తర్వాత మళ్లీ కూల్చివేతలు మొదలు పెడతామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ విషయంలో కూడా హైడ్రాకు ఒక ప్లాన్ ఉందని తెలిపారు.త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని చెరువులు, ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడుతుందన్నారు. రెండు వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో హైడ్రా పని చేస్తుందని తెలిపారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు తమకు సంబంధం లేదని తేల్చి చెప్పారు. అయినా మూసీ ఆక్రమణలపై కూడా దృష్టి సారిస్తామన్నారు.ఆక్రమణల విషయంలో భూ యజమానులకు మాత్రమే కాదని... కిరాయిదారులకు కూడా నోటీసులు ఇస్తామన్నారు. ప్రస్తుతం చెరువుల పునరుజ్జీవంపై దృష్టి సారించామన్నారు. త్వరలో 12 చెరువులను పునరుద్ధరిస్తామని తెలిపారు. అన్ని చెరువుల ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్ల వివరాలను తమ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు.హైడ్రా ఎవరికీ ఎన్‌వోసీ ఇవ్వదని తెలిపారు.

## సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం

**- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**




- సంక్రాంతి నుంచి ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్న మంత్రి
- సాగు విస్తీర్ణాన్ని రిమోట్ సెన్సింగ్ ద్వారా గుర్తించేలా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్28,(నిజం చెపుతాం) సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వాలనేది తమ ప్రభుత్వం ఉద్దేశమని, ఈ పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాను వినియోగించబోతున్నట్లు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో ఆయన రైతు భరోసాపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... సంక్రాంతి నుంచి రైతు భరోసాను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలను చేపడుతున్నట్లు చెప్పారు. రైతు భరోసా పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటను వినియోగిస్తామన్నారు. గ్రామాల్లో సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలను సేకరిస్తున్నట్లు చెప్పారు.

## గిర్మాపూర్-యాదాద్రి ఆర్ఆర్ఆర్ పనులకు టెండర్లు

హైదరాబాద్,డిసెంబర్28,(నిజం చెపుతాం) తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో నాలుగు లైన్ల ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. గిర్మాపూర్ నుంచి యాదాద్రి వరకు ఎక్స్‌ప్రెస్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.మొత్తం నాలుగు విభాగాలుగా విభజించి రూ.5,555 కోట్లతో రోడ్డు నిర్మాణానికి టెండర్లను ఆహ్వానించారు. రెండేళ్లలో ఆర్ఆర్ఆర్ నిర్మాణం పూర్తి చేయాలని టెండర్ ఆహ్వాన నిబంధనల్లో స్పష్టం చేసింది. ప్యాకేజీ 4లో భాగంగా ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి జిల్లా రాయగిరి వరకు 43 కిలోమీటర్ల ఎక్స్‌ప్రెస్ రోడ్డు నిర్మాణ పనులకు కేంద్రం టెండర్లను పిలిచింది.





## జనవరి 1 నుంచి అమల్లోకి భూ భారతి

- డిసెంబర్ 31తో కాలం చెల్లిపోనున్న ధరణి పోర్టల్
- భూ భారతి పోర్టల్‌ను నిర్వహించనున్న ఎన్ఐసీ
- ధరణి డేటాను ఎన్ఐసీకి బదిలీ చేయనున్న టెర్రాసిస్

హైదరాబాద్,డిసెంబర్ 28,(నిజం చెపుతాం) భూ భారతి కొత్త ఆర్వోఆర్ చట్టం వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌కు ఈ నెల 31తో కాలం చెల్లిపోనుంది. ధరణి పోర్టల్ నిర్వహణను టెర్రాసిస్ చూస్తోంది. ఈ గడువు కూడా ఈ నెలాఖరుతోముగియ నుంది. ఈ క్రమంలో కొత్త ఏడాది నుంచి భూ భారతి పోర్టల్ అమల్లోకి రానుంది.భూ భారతి పోర్టల్‌ను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) పూర్తిస్థాయిలో నిర్వహించనుంది.

## మన్మోహన్ స్మారకచిహ్నం కోసం కేంద్రం స్థలం కేటాయిస్తుంది...

- ఖర్గేకు, మన్మోహన్ కుటుంబ సభ్యులకు అమిత్ షా కూడా తెలిపారన్న కేంద్రమంత్రి
- కాంగ్రెస్ రాజవంశానికి చెందని ఆ పార్టీ ప్రధానులను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శ



న్యూఢిల్లీ,డిసెంబర్28,(నిజం చెపుతాం) మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం కోసం కేంద్ర ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తుందని, ఇది మాజీ ప్రధానులందరికీ నిబంధనల ప్రకారమే జరుగుతుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. మన్మోహన్ సింగ్ మరణాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. ఇది తమను నిరుత్సాహపరిచిందన్నారు.మన్మోహన్ అంత్యక్రియల విషయంలో తన వైఖరితో బీజేపీ ప్రభుత్వం ఆయనను అవమానించిందని, అంత్యక్రియలను అధికారిక స్మశాన వాటికలో కాకుండా నిగంబోధ్ ఘాట్ వద్ద జరిపిందని కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఈ విమర్శలపై కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.నిబంధనల ప్రకారం మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం కోసం స్థల కేటాయింపు జరుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా... ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, మన్మోహన్ కుటుంబ సభ్యులకు తెలియజేశారని, కానీ కాంగ్రెస్ మాత్రం రాజకీయం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రాజవంశానికి చెందని (నెహ్రూ, గాంధీ కుటుంబానికి చెందని) ప్రధానులు పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అగ్రనేత ప్రణబ్ ముఖర్జీ వంటి వారిని ఆ పార్టీ నిరంతరం మోసం చేస్తూ... అవమానాలకు గురి చేసిందని ఆరోపించారు. ఈ విషయం చరిత్రే చెబుతోందన్నారు. మన్మోహన్ మరణానికి కాంగ్రెస్ సంతాపం తెలియజేసినప్పటికీ... ఆ పార్టీ ఆయనకు చేసిన అవమానాలను మనం విస్మరించకూడదన్నారు.

## కారు రేసింగ్ వ్యవహారంలో డబ్బు చెల్లింపుతో నాకు సంబంధం లేదు

**-కేటీఆర్**

**- తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు**



హైదరాబాద్,డిసెంబర్28,(నిజం చెపుతాం) ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో డబ్బు చెల్లింపుతో తనకు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన హైకోర్టులో ఈరోజు అఫిడవిట్ సమర్పించారు. ఈ-కార్ రేసింగ్ కేసుపై ఏసీబీ విచారణ జరుపుతోంది. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్వాష్ పిటిషన్‌పై ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది.దీంతో కేటీఆర్ ఈరోజు రిప్లై ఇస్తూ అఫిడవిట్ దాఖలు చేశారు. ఒప్పందాల అమలు, డబ్బు చెల్లింపుతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఈ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఒప్పందం అమలులో విధానపరమైన అంశాలను చూసే బాధ్యత మంత్రిగా తనది కాదని తెలిపారు. విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై పర్మిషన్‌కు సంబంధించి సంబంధిత బ్యాంకు చూసుకోవాలని అందులో పేర్కొన్నారు.ఫార్ములా ఈ-కార్ రేస్ ను ప్రమోట్ చేసే ముందు చెల్లింపులకు సంబంధించి లీగల్ ఇష్యూస్ హెచ్ఎండీఏ సంస్థ పరిగణనలో ఉంటాయన్నారు. అలాగే రూ.10 కోట్లు దాటే చెల్లింపులకు కేబినెట్ అనుమతి తీసుకోవాలని హెచ్ఎండీఏ నిబంధనల్లో లేదన్నారు. నగర, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఈ వ్యవహారాల్లో తనకు సంబంధం లేదన్నారు.

# శబరిమలైకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



వలిగొండ డిసెంబర్ 28 (నిజం చెపుతాం) మండలంలోని ముద్దాపురం గ్రామంలో శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మండల పూజ మహోత్సవంలో భాగంగా శనివారం డింగిరి శేషాచార్యులు ఆధ్వర్యంలో హోమం, గణపతి పూజా కార్యక్రమాలతో పాటు పడిపూజ కనుల పండుగగా ఘనంగా నిర్వహించారు. స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమలైకు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వాకిటి వెంకట్ రెడ్డి, మీసాల ముత్యాలు, జక్క వెంకట్ రెడ్డి, కందాటి నర్సిరెడ్డి, కందాటి నిఖిల్ రెడ్డి, సురేష్, మల్లేష్, రఘు తదితరులు శబరిమలైకు బయలుదేరారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన రేగు సిద్ధులు



రాజపేట,డిసెంబర్28(నిజంచెపుతాం)రాజాపేట మండల కేంద్రంలో బంటు గూడెం కాలనీకి చెందిన గొల్లెన బిక్షపతి ఇటీవల మరణించినగా వారి కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ నాయకుడు రేగు సిద్ధులు పరామర్శించి 50 కేజీల బియ్యంఅందజేశారు. ఈకార్యక్రమంలోగొల్లెనరవి,కర్రెకనకయ్య,స్వామి,కర్ణాకర్,నర్సింలు ,శేఖర్ ,సురేష్ ,నరసయ్య,ఐలయ్య,సోములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్ధి ఉద్యమకారులను ఆదుకోవాలి

## -జాజుల లింగం గౌడ్



మిర్యాలగూడ డిసెంబర్ 28(నిజం న్యూస్ 250 గజాల ఇంటి స్థలాన్ని కటాయించాలని ఐటీ,పారిశ్రామిక మరియు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారిని మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసిన బీసీ నేత లింగంగౌడ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తమ జీవితాలను,సమయాన్ని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ సాధించిన తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ నేతృత్వంలో మినిస్టర్ క్వార్టర్స్ లో ఐటీ పారిశ్రామిక మరియు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారిని కలిశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ గతంలో తెలంగాణ ఉద్యమకారులను అన్ని విదాలుగా ఆదుకుంటామని కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏనాడు పట్టించుకోలేదని కేవలం కొంతమందికి మాత్రమే అవకాశం కల్పించారని అన్నారు చాలామంది ఉద్యమకారులు కలుద్దామని అపాయింట్మెంట్ కోసం ప్రయత్నించినా కనీసం కన్నెత్తి కూడా చూడలేదు కనీసం ఈ ప్రభుత్వమైన ఉద్యమంలో పాల్గొని రోడ్ల పాలై జీవితాలను ఆగం చేసుకున్న ఉద్యమకారులపై దృష్టి సారించి తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకొని వారికి 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనేటి రమేశ్, కిరణ్,రమేశ్, సోమేష్ తదితరులు పాల్న్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## - మిర్యాలగూడ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో



మిర్యాలగూడ డిసెంబర్ 28 (నిజం న్యూస్)మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 25వ వార్డుకు చెందిన పుట్ట సంధ్య గారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రెడ్డి కాలనీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి సమన్వయంతో 25వ వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వంతో పోలిస్తే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మెరుగైన పాలన జరుగుతోందని ప్రశంసించారు. ముఖ్యంగా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసిన కొద్ది కాలంలోనే అనుభవించి ఆదుకోవడం ఆపద్బాంధవుని న్యాయస్థాయిని చూపిస్తుందని అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బట్ల లక్ష్మా రెడ్డి కృషితో లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్



వలిగొండ డిసెంబర్ 28 (నిజం చెపుతాం) మండల పరిధిలోని పహిల్వాన్ పుర్ గ్రామానికి చెందిన బండారు శ్రీరాములు గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ప్రముఖ వ్యాపారవేత్త ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో మృతుని కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మూత పడిన ఎం.ఆర్.సి...మూగబోయిన కంప్యూటర్లు

## - ఇప్పటికైనా మా గోడు వినరా సి.ఎం సార్.




ఆలేరు డిసెంబర్ 28 (నిజం చెపుతాం)సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆలేరు మండలంలో పనిచేస్తున్నటువంటి వారందరూ గత 19 రోజులుగా సమ్మెలో పాల్గొనడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అది నెరవేరని కారణంగా రాష్ట్రస్థాయిలో పిలుపు మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరూ యాదాద్రి జిల్లా కలెక్టరేట్ వద్ద సమ్మె చేయడం జరుగుతుంది.అప్పటినుంచి ఎంఆర్సి లలో పనిచేస్తున్నటువంటి మండల బాధ్యతలు నిత్యం చూసుకునే ఎంఐఎస్ కోఆర్డినేటర్లు,యల్ డి ఏలు, మెసెంజర్లు,భవిత సెంటర్లో పనిచేసే ఐఆర్పీలు,కాంప్లెక్స్ స్థాయిలో పనిచేసే సి ఆర్ పి లు,పాఠశాల స్థాయిలో పనిచేసే పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు అందరు కూడా 19 రోజులుగా సమ్మెలో ఉండడం కారణంగా పనులన్నీ ఎక్కడికి అక్కడే ఆగిపోయాడం జరిగింది.వీరు గత 18 సంవత్సరాలుగా చాలి చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమని రెగ్యులరైజ్ చేస్తారని ఆశతో ఉన్నారు.ఇప్పటికైనా వారి కల నెరవేరేనా.

# నేడు యాదాద్రి భువనగిరి జిల్లాకు బస్సుజాత విచేయుచున్నది, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలి

## - ఆరోగ్య కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## -18 వేలు కనీస వేతనం ప్రభుత్వం నిర్ణయించి ఆరోగ్య కార్యకర్తలకు అందించాలి

## - కొల్లూరి అంజనేయులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్.

మోటకొండూరు: డిసెంబర్ 28(నిజం చెపుతాం)స్కీం వర్కర్లలో ఒకరైన ఆశ వర్కర్లు గత 19 సంవత్సరాల నుండి ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్లో అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నారని వారికి కనీస వేతనం 18 వేల రూపాయలు ప్రభుత్వం నిర్ణయం చేసి వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం రోజు మోటకొండూరు పట్టణ కేంద్రంలోని సిఐటియు మండల ముఖ్యుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ... సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా బస్సుజాత కార్యక్రమం నడుస్తుందని ఈ బస్సు జాత కార్యక్రమం రేపు ఆదివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లాకు చేరుకుంటుందని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆశ వర్కర్లు వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు రాత్రి అనక పగలనక నిరంతరం ప్రజలు ఆరోగ్యబారిన పడకుండా సేవలు అందిస్తున్నారని కానీ ప్రభుత్వం ఆరోగ్య కార్యకర్తలకు (ఆశాలకు) చెల్లించేది పనిని బట్టి పారిదోషకం మాత్రమేనని ప్రతి రోజు ఉదయం నుండి రాత్రి వరకు పనిలో ఉండాలని లేకపోతే పారితోషకాలు తగ్గించి రాస్తామని ఆశాలను అధికారులు బెదిరిస్తున్నారని ఇప్పటి వరకు ఈఎస్ఐ పీఎఫ్ ఉద్యోగ భద్రత తదితర సమస్యలు కూడా పరిష్కారం కాలేదని ఆరోగ్య శాఖ మంత్రికి రాష్ట్ర ఉన్నతాధికారులకు మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతి పత్రం ద్వారా ప్రభుత్వాన్ని కోరామని ఫిబ్రవరి నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని దేశ వ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యల పైన సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించిందని వాటి ఫలితంగా 2013 సంవత్సరంలో జరిగిన 45 ఇండియన్ లేబర్



కాన్ఫరెన్స్ సమావేశం స్కీం వర్కర్లలో భాగమైన ఆశాలను కార్మికులుగా గుర్తించిందని స్కీములను ప్రైవేటీకరణ చేయరాదని తీర్మానం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వడ్డెబోయిన మహేందర్, చీరాల ఉపేందర్, వంగపల్లి సాయిలు, చెరుకు అనిల్ చారి, నరసింహ,బోట్ల తిరుమల్,బందెల భాస్కర్,కొల్లూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను క్రమబద్ధీకరించాలి

## -బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి శ్రీ ఊరిబండి శ్రీనివాస యాదవ్.

మిర్యాలగూడ డిసెంబర్ 28(నిజం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 19 రోజుల నుంచి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి కలెక్టరేట్ ముందు నిర్వాధక సమ్మె చేస్తున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగస్తులు సర్వ శిక్ష అభియాన్ కింద 19360 మంది ఉద్యోగస్తులు తమను రెగ్యులర్ చేయాలని నిరవధిక సమ్మె చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిలిచి వారిని పర్మిట్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం కోరుతున్నాం గత ప్రభుత్వాలు వారిని పర్మినెంట్ చేస్తున్నన్ని మోసం చేయడం జరిగింది ఇప్పుడున్న ముఖ్యమంత్రి గారు 2023 సెప్టెంబర్ లో హనుమకొండలో ఏకశిలా పార్కు దగ్గర కాంగ్రెస్ పార్టీని గెలిపించితే మేము మిమ్ములను పర్మినెంట్ చేస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది గత కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయితే కాంట్రాక్టర్ అవుట్ స్పోర్ట్స్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తానని మాట ఇచ్చి మోసం చేయడం జరిగింది ఇప్పుడు ముఖ్యమంత్రి గారు మహామీ ఇచ్చారు కాబట్టి వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని



బీసీ సంక్షేమ సంఘం నుంచి కోరుతున్నాం సమగ్ర శిక్ష అభియాన్ కింద ఉద్యోగస్తులు పాఠశాల నుంచి జిల్లా డీఈఓ ఆఫీస్ వరకు వివిధ కేజీబీవీ ల నుంచి భవిత సెంటర్లో కూడా పనిచేయడం జరిగింది ప్రతి వింగుల సభ్యులు పాల్గొనడం జరిగింది సమ్మెలో వీరికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనంఉద్యోగస్తులకు ఇవ్వాలని కేజీబీవీ లో పనిచేసే పార్ట్ టైం కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ కు 7800 నాన్ టీచింగ్ సిబ్బందికి 9800 పి టి ఐ లకు పదివేల ఐదు వందల రూపాయలు ఏఎన్ఎం సిబ్బందికి 14300 వీరికి ఇంత తక్కువ జీతం ఇచ్చి వారి శ్రమను దోచుకోవడం జరుగుతుంది ప్రభుత్వ సెక్టార్ లోనే పనిచేసే వారికి ఇంత శ్రమ దోపిడీ జరుగుతే ప్రవేట్ సెక్టార్ లో ఎలా ఉంటదని ఒకసారి అర్థం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ప్రభుత్వ స్కూల్లో పనిచేసే టీచర్ కు లక్ష రూపాయలు ఇస్తారు అదే స్కూల్లో పనిచేసే పిటి 100 500 రూపాయలు వేయడం ఎంతవరకు సమంజమని అనడం జరిగింది ప్రభుత్వంలో విద్యాశాఖ అతి ముఖ్యమైనది కాబట్టి ఎస్ఎస్సి ఉద్యోగస్తులను పిలిపించి వారి డిమాండ్లను మాట్లాడి వెంటనే వారిని వీధుల్లోకి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం నుంచి ప్రభుత్వం కోరుతున్నాం సీఎం రేవంత్ రెడ్డి గారి మాట ఇచ్చారు కాబట్టి మాట ప్రకారం వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాం గతంలో కేసీఆర్ మోసం చేయడం జరిగింది వారిని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం వారిని ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం నుంచి ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు గంట రాంబాబు యాదవ్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

# వంట సరుకులు లేవని - విద్యార్థుల పస్తులు




మిర్యాలగూడ డిసెంబర్ 28 (నిజం న్యూస్) దామరచర్ల ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ నిర్వహిస్తున్న ఎస్సీ హాస్టల్ లో అశ్రద్ధ కారణంగా విద్యార్థులు పస్తులతో ఉంటున్న ఘటన సంచలనం సృష్టించింది. వంట సరుకులు లేకపోవడంతో వంట మాస్టర్ వంట చేయకుండానే విడిది చేయగా, విద్యార్థులు ఆహారం లేక ఇబ్బందులు పడుతున్నారు.హాస్టల్ వార్డెన్ అమర్నాథ్ ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకుండా ఉండటం, ఏ ఎస్ డబ్ల్యూ గారికి సమాచారం అందించినప్పటికీ పట్టించుకోకపోవడం విద్యార్థుల బాధలను మరింత పెంచాయి. ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్టూమ్ చార్జీలు, డైట్ చార్జీలు పెంచినా, వీటి సద్వినియోగం లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తోంది.వాచ్ మెన్ డ్యూటీకి రాకుండా జీతం తీసుకుంటుండడాన్ని, హాస్టల్ పనుల పట్ల నిర్లక్ష్యాన్ని మాల మానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్ళపల్లి విజయ్ తీవ్రంగా తప్పుబట్టారు. విద్యార్థులకు ఆహారం అందించకుండా వదిలేయడాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, హాస్టల్ వార్డెన్ అమర్నాథ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని తాళ్ళపల్లి విజయ్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల పస్తులతో ఉన్న పరిస్థితిని అధిగమించి హాస్టల్ నిర్వహణను సక్రమంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మిర్యాలగూడలో అక్రమ నిర్మాణాల తొలగింపు





మిర్యాలగూడ డిసెంబర్ 28 (నిజం న్యూస్) మిర్యాలగూడ పట్టణంలో అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యలు పటిష్ఠంగా కొనసాగుతున్నాయి. సాగర్ రోడ్డుపై ఉన్న వివిధ నిర్మాణాలను అధికారులు భారీ పోలీసు బలగాల సహాయంతో తొలగించారు. ఈ చర్యల్లో స్థానిక ప్రజా ప్రతినిధుల అనుచరులకు చెందిన స్థలంలో ఉన్న రేకుల షెడ్లను కూడా అధికారులు కూల్చివేశారు.పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు మధ్య జరిగిన ఈ చర్యలు ప్రజల దృష్టిని ఆకర్షించాయి. అధికారులు సరైన అనుమతులు లేకుండా నిర్మించబడిన నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు.ఇక స్థానిక ప్రజలలో ఈ చర్యలపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఈ చర్యలను అభినందిస్తుండగా, మరికొందరు అధికారుల తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. "అక్రమ నిర్మాణాలు పట్టణ అభివృద్ధికి అడ్డుగా మారుతున్నాయి. ఇలాంటి చర్యలు అవసరమే," అని అధికారులు తెలిపారు.పట్టణ శుభ్రతకు కృషి చేస్తున్న అధికారులుఈ చర్యలను మరింత సమర్థంగా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు. "ప్రజా సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలకు అందరి సహకారం అవసరం," అని స్థానిక ప్రజా ప్రతినిధులు సూచించారు.

# ఓయూ ఆర్ట్స్ కళాశాలకు ట్రేడ్ మార్క్

## -బీసీ నేత లింగంగౌడ్ హర్షం



మిర్యాలగూడ డిసెంబర్ 28 (నిజం న్యూస్)వంద సంవత్సరాల చరిత్ర గల్గిన ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల భవనానికి అరుదైన గౌరవం దక్కడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం కాలంలో నిర్మించిన ఈ భవన నిర్మాణానికి ప్రతిష్టాత్మక భారత ప్రభుత్వ ట్రేడ్ మార్క్ గుర్తింపు లభించడం గొప్ప విషయమని ఇప్పటివరకు దేశంలో కేవలం రెండింటికి మాత్రమే ఈ అరుదైన అవకాశం దక్కిందని ముంబైలోని తాజ్ మహల్ హోటల్ కు మరియు స్టాక్ ఎక్స్చేంజ్ భవనాలకు మాత్రమే గుర్తింపు కలిగి ఉన్నదని మూడవదిగా ఆర్ట్స్ కళాశాల నిలవడం చాలా గొప్ప విషయం అన్నారు.

# కల్వరాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 28 (నిజం చెపుతాం) మీపనగండ్ల మండలం పరిధిలోని కల్వరాల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే లోడింగ్ చేయాలని చెప్పారు. రైతులను ఎక్కువ రోజులు వేచి ఉంచేలా చేయొద్దని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇలాంటి అసౌకర్యం గాని ఇబ్బందులు గాని లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రానికి ఎంతమంది రైతులు ధాన్యం చేస్తున్నారు ఎంత మేర తెస్తున్నారని వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని పిపిసి ఇన్చార్జికి సూచించారు. లోడింగ్ జరిగి ధాన్యం మిల్లుకు పంపిన వెంటనే వాట్సాప్ ద్వారా ట్రక్ షీట్ తెప్పించుకొని రైతులకు వెంటనే నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వీపనగండ్ల ఎంపీడీవో శ్రీనివాస్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 28 (నిజం చెపుతాం)శనివారం సాయంత్రం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, సర్వే చేస్తున్న సిబ్బందితో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే అషామాషిగా చేయవద్దని, నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేవిధంగ సర్వే జరగాలని ఆదేశించారు. అర్హత ఉన్న వారికి కాకుండా అనర్హులకు లబ్ధి చేకూర్చే విధంగా తప్పులు చేస్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.సర్వే చేసే ముందు రోజు దరఖాస్తుదారునికి సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రస్తుతం ఉన్న ఇల్లు ఫోటో అందులో ఉన్న మౌలిక వసతుల ఫోటో తీసుకోవాలని, అదేవిధంగా కొత్తగా ఇల్లు నిర్మించుకొనున్న ఖాళీ స్థలం ఫోటో తీసుకొని జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు.స్వంత స్థలం కాకుండా ప్రభుత్వ స్థలం చూపిస్తే అంగీకరించవద్దని సూచించారు.సర్వే అనేది చాలా నాణ్యతతో కూడినదై ఉండాలని ఆదేశించారు.సర్వే సకాలంలో పూర్తి చేయాలని, అదే సమయంలో నాణ్యతతో కూడినదై ఉండాలని ఆదేశించారు.లాగిన్ లు తీసుకొని సర్వే చేయకుండా ఉన్న సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటి వరకు లక్ష్యం మేరకు సర్వే పూర్తి చేయని మండల అధికారులపై కలక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 27 నాటికి వనపర్తి జిల్లాలో 84141 దరఖాస్తులు సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జడ్పి సీఈఓ యాదయ్య, డి.పి. ఒ సురేష్, హౌసింగ్ డి.ఈ విటోబా, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులలో మాజీ ప్రధాని మన్మోహన్ కు ఘన నివాళ్ళు



మాడ్గుల డిసెంబర్ 28 ( నిజం చెపుతాం): భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు మాడ్గుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణం లో రేవంత్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఇక లేరని,ఆయన మరణం భారతదేశానికి తీరని లోటు అని ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య, రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, హుస్సేన్, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూదిని గోవర్ధన్ రెడ్డి, ఇబ్రహీం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే శ్రీను, అన్నేపాక నరసింహ, వెంకటయ్య, తోడియ, జంగయ్య, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఆర్థిక సహాయం అందజేత



డిసెంబర్ 28 (నిజం చెపుతాం) వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామ నివాసి గోరటి శ్రీశైలం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని, మొక్తాల రమేష్ సహృదయంతో తనవంతుగా 10 వేల రూపాయలు అందజేసి, గోరటి శ్రీశైలానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. వారి వెంట శానమోని కృష్ణయ్య, ఎండి బాబా, గోరటి కృష్ణ, మహేష్ తదితరులు ఉన్నారు.

## సెలవుల్లో ఉంటున్న పంచాయతీ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 28 (నిజం చెపుతాం)శనివారం పానగల్ మండల పరిధిలోని అన్నారం తండా, కేతపల్లి, విపనగండ్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధుల్లో పాల్గొనకుండా అనధికారిక సెలవుల్లో ఉంటున్న పంచాయతి కార్యదర్శులపై, ఇతర సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేయాలని ఆదేశించారు.ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రతిరోజు పర్యవేక్షించాలని చెప్పారు. సర్వే చేస్తున్న సిబ్బంది వద్ద తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సంబంధించిన ఇండ్ల జాబితా ఉండాలని,దాని ప్రకారమే సర్వే చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వహించే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను వేగంగా పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రతిరోజు సర్వే సిబ్బంది తమకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పానగల్ మండల ఎమ్మార్వో సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో గోవిందరావు, వీపనగండ్ల ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ...



మాడ్గుల డిసెంబర్ 28( నిజం చెపుతాం): రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినట్టు మండల విద్యాధికారి సర్దార్ నాయక్ తెలిపారు.ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన సూచించారు.అదేవిధంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాధికారి సందర్శించిన సమయంలో విద్యార్థినిలు ఆట వస్తువులు సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని అడగగా అందుకు సానుకూలంగా స్పందించిన విద్యాధికారి వారం రోజులలో ఆటవస్తులు అందజేస్తానని, సైన్స్ ల్యాబ్ కు సంబంధించిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థినిలకు హామీ చారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆయన విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఉపాధ్యాయులకు,వంట నిర్వాహకులకు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి సభను విజయవంతం చేయాలి



షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 28 నియోజకవర్గ అధ్యక్షులు పాత్లావత్ లక్ష్మణ్ నాయక్ పిలుపు. కేశంపేట్ మండల లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు జర్పుల రాజు నాయక్ ఆధ్వర్యంలో గుట్టల గడ్డ తాండ లో ప్రచారం. ఈకార్యక్రమంలో మండల నాయకులు ఉపా అధ్యక్షులు రాంచందర్ నాయక్ ప్రధాన కార్యదర్శి వాడిత్య శ్రీనివాస్ నాయక్ గుట్టలగడ్డ తండా.. నూతన కార్యవర్గం కమిటీ సభ్యులు ఎన్నిక గ్రామ కమిటీ అధ్యక్షులుగా. వాడిత్య గాణేష్ , ఉపాధ్యక్షులు కేతావత్ భాస్కర్ నాయక్, మూడవ శ్రీను నాయక్, కేతావత్ లక్ష్మయ్య నాయక్, ప్రధాన కార్యదర్శి మూడవత్ హిరామన్ నాయక్, కేతావత్ తుకారాం, యం శంకర్ ,వడ్త్యె భాస్కర్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా. ఎం శ్రీను నాయక్, కోట్యా నాయక్, శ్రీకాంత్ నాయక్ ,శివ రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు,

## వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి



### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 28 (నిజం చెపుతాం)శనివారం వీపనగండ్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఓపి రిజిస్టర్, డెలివరీలకు సంబంధించిన రిజిస్టర్, మందుల రిజిస్టర్ లను తనిఖీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు.వైద్యులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర మందుల నిల్వలు ఉన్నాయా లేదా చూసుకోవాలన్నారు. వైద్యుల హాజరుపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దృష్టి సాదించాలని సూచించారు. ఆస్పత్రికి లో కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని, ప్రసవాల సంఖ్య మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కల్వరాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన.మీపనగండ్ల మండలం పరిధిలోని కల్వరాల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే లోడింగ్ చేయాలని చెప్పారు. రైతులను ఎక్కువ రోజులు వేచి ఉంచేలా చేయొద్దని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇలాంటి అసౌకర్యం గాని ఇబ్బందులు గాని లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రానికి ఎంతమంది రైతులు ధాన్యం చేస్తున్నారు ఎంత మేర తెస్తున్నారని వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని పిపిసి ఇన్చార్జికి సూచించారు. లోడింగ్ జరిగి ధాన్యం మిల్లుకు పంపిన వెంటనే వాట్సాప్ ద్వారా ట్రక్ షీట్ తెప్పించుకొని రైతులకు వెంటనే నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వీపనగండ్ల ఎంపీడీవో శ్రీనివాస్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మాజీ ప్రధాని మరణం భారతదేశానికి తీరని లోటు

### - సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశి చంద్ రెడ్డి...



మాడ్గుల డిసెంబర్ 28 (నిజం చెపుతాం): భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకే కాదు దేశానికే తీరని లోటు అని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చెల్లా వంశీ చందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ఢిల్లీలోని ప్రభుత్వ లాంచనాల ప్రకారం శనివారం నిర్వహించగా ఆయన నివాసానికి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీచందర్ రెడ్డి వెళ్లి ఆయన మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు.భారతదేశానికి రెండు పర్యాయాలుగా ప్రధాన మంత్రిగా వ్యవహరించి ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రా గామీగా నిలిపారని ఆయన దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఆయన మరణం పార్టీకే కాదు దేశానికే తీరని లోటు అని ఆయన అన్నారు.

## అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి

### - డిప్యూటీ కమీషనర్ శశిరేఖ...



గండిపేట్, డిసెంబర్ 28 (నిజం చెపుతాం): ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి అని మెహిదీ పట్నం సర్కిల్ 13 డిప్యూటీ కమీషనర్ శశిరేఖ అన్నారు. శనివారం తన చాంబర్ లో సర్కిల్ పరిధిలోని వివిధ విభాగాల అధికారులతో కలిసి సర్కిల్ పరిధిలోని సమస్యలను చర్చించారు. సమస్యలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేసిన వెహికల్ లను రోడ్లపైనే వుంచటం ద్వారా ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని ఈ సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అలాగే రోడ్లపై విద్యుత్ వైర్లు కుప్పలుగా వేయటం ఆ ప్రాంతాలలో చెత్త చెదారం పేరుకు పోవటం....ఫ్లై ఒవర్ ల కింద విద్యుత్ పైపులు వదలటం ద్వారా ఆయా ప్రాంతాలు ఇబ్బందికరంగా మారుతున్నాయన్నారు. కమేలా వద్ద నీట్ నెస్ మెంటెన్ చెయ్యాలి అని...అక్కడికి వచ్చే వెహికల్స్ కు పార్కింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రోడ్లలో ఇబ్బందికరంగా వున్న ఎలక్ట్రికల్ పోల్స్ తొలగించాలన్నారు. సిగ్నల్స్ వద్ద వుండే బెగ్గర్స్ ను బేగంపేట్, గోల్నాక షెల్టర్ హోమ్స్ కు తరలించాలని యుసిడి అధికారులకు సూచించారు. ఫుట్ పాత్ ల ఎన్ క్రోచ్ మెంట్ లను తొలగించాలని...రోడ్లపై గృహనిర్మాణ సామాగ్రి వేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని... ఎప్పటికప్పుడు సర్కిల్ పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించటంలో అన్ని శాఖలు అప్రమత్తంగా వుండాలి అన్నారు. ఈ సమావేశంలో ఇంజినీరింగ్,టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ,యుసిడి, ఎలక్ట్రికల్, ట్రాఫిక్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులర్పించిన ఎంఎల్ఏ



ఇల్లందు డిసెంబర్ 28 (నిజం న్యూస్) ఇల్లందు పట్టణ కొత్త బస్టాండ్ వద్ద కీర్తిశేషులు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సంతాప సభ ఏర్పాటు1,2,3,వార్డుల కాంగ్రెస్ పార్టీ కమిటీలా ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణం కొత్త బస్టాండ్ వద్ద,1,2,3, వార్డుల కాంగ్రెస్ పార్టీ కమిటీల కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు దొడ్డ డేనియల్ గారి సమక్షంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం ఎల్ ఏ కోరం కనకయ్య పాల్గొని అనారోగ్యంతో ఢిల్లీలోని నిమ్స్ ఆస్పత్రిలో మృతి చెందిన కీర్తిశేషులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారికి ఘన నివాళులర్పించి అనంతరం ఎం ఎల్ ఏ కోరం కనకయ్య భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలను కొనియాడారుకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సామమూర్తి బోళ్ళ సూర్యం చల్లా శ్రీనివాసరావు ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూర్య 3. వార్డు కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరావు 1. వార్డ్ కౌన్సిలర్ వార రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు పింగిలీ నరేష్ నీలం రమేష్ గుండంపల్లి సతీష్ నాయుడు వచ్చా వెంకన్న జెట్టి కిషోర్ సూర్య ప్రకాష్ ఎస్ కే సలీం రాజేందర్ దళితరత్న మేకల శ్యామ్ మాదిగ కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ నాయకులు చల్ల భారతి వరలక్ష్మి నిర్మల కమల అనిత మరియు కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు పాల్గొని ఘన నివాళులు అర్పించడం జరిగింది

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# 108 కేజీల బెల్లం పట్టివేత..



## - అశోక్ లేలాండ్ ట్రక్ స్వాధీనం.
## - ఒక వ్యక్తి అరెస్ట్.. పరారీ లో ఒకరు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం పిచ్చుకల తండా గ్రామానికి చెందిన బదావత్ కోటేశ్వర రావు, కొత్తగూడెం పెద్ద బజారుకు చెందిన సంజయ్ లడ్డ ఇద్దరు కలిసి నాటుసారా తయారీకి వాడు ముడి పదార్థాలు అయినా బెల్లం, పటికలు తమ దగ్గర ఉన్న ట్రక్ లో కొత్తగూడెం నుంచి తీసుకు వచ్చి పిచ్చుకల తండ గ్రామ శివారున అటవీ ప్రాంతంలో బట్టీ పెట్టి నాటుసారా తయారు చేసి చుట్టు ప్రక్కల గ్రామాలలో అమ్మకాలు జరుపుతున్నారని కచ్చితమైన సమాచారం మేరకు కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ మరియు మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది దాడులు నిర్వహించి (108) కేజీల బెల్లం, (05)కేజీల పటిక, (02) లీటర్ల నాటుసారా, అశోక్ లేలాండ్ ట్రక్, ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పర్చుకొని, (100) లీటర్ల బెల్లం పానకం సంఘటన స్థలంలో ధ్వంసం చేసినట్లు, వారివురి మీద కేసు నమోదు చేసినట్లు మణుగూరు ఎక్సైజ్ సీ ఐ రాజిరెడ్డి తెలిపారు ఈ తనిఖీల్లో ఎస్.ఐ లు గౌతమ్, కిషోర్ బాబు సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్ పాషా, గురవయ్య, సుమంత్, రమేష్, ప్రసన్న, శ్రీను, అమల పాల్గొన్నారు.

# పాదర్శకంగా మోడల్ మార్కెట్ గదులు కేటాయింపు



## - కూరగాయల వ్యాపారస్తులంరికి కింద ఫ్లోర్ గదులు
## - కోరం కనకయ్య ఇల్లందు శాసనసభ్యులు

ఇల్లందు డిసెంబర్ 28 (నిజం న్యూస్) ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల విక్రయ దారులకు మోడల్ మార్కెట్ గదులు కేటాయింపు పై ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో ఇల్లందు పురపాలక సంగం ఆధ్వర్యంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం అయినది యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కోరం కనకయ్య గారు హాజరయ్యారు సమావేశం ఉద్దేశించి ఎమ్మెల్యే గారు చైర్మన్ గారు మాట్లాడుతూ అర్హులందరికీ పాదర్శకంగా మోడల్ మార్కెట్ గదులు కేటాయింపు ఉంటుందని తెలిపారు వ్యాపారస్తులకు ఎవరికి కూడా నష్టం కలగకుండా అతి తక్కువ కిరాయి కేటాయించడం అయిందని తెలిపారు అనంతరం కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్‌లి గారు మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ కూడా కూరగాయల వ్యాపారాలు జరగద్దని ఒక్క మోడల్ మార్కెట్ నుండి జరిగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు కింద ఫ్లోర్ 2000 పైన ఫ్లోర్ 1500 రూపాయలు రెంటు నిర్ణయించడం అయినదని తెలిపారు రెండు రోజులలో షాపులకు లాటరీ పద్ధతిలో కేటాయించడం జరుగుతుందని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ మేనేజర్ అంకు షావలి గారు ఆర్ ఐ శ్రీనివాస్ మున్సిపల్ కౌన్సిలర్లు అంకెపాక నవీన్ కుమార్ సయ్యద్ ఆజాం ఎస్కే జానీ ఎర్ర ఈశ్వర్ ఎలమందల వాసు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారుకార్యక్రమం అనంతరం ఇటీవలే జాతీయస్థాయిలో ఢిల్లీ నందు అవార్డు అందుకున్న ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ గారిని శాలువాతో సత్కరించిన ఇల్లందు శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య గారు

# తెలంగాణ స్టేట్ హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకముగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం



తల్లాడ డిసెంబర్ 28 (నిజం చెప్తాం) ఈరోజు తెలంగాణ స్టేట్ హైకోర్టు లీగల్ సర్వీస్ అథారిటీ న్యాయమూర్తి పంచాక్షరి నీ మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ తేల్లూరి చిన్న ఏసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ మంచు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు చట్టాలపై హక్కులపై అంగనవాడి వాళ్లకి ఆశ వర్కర్లకు గ్రామ దీపకులకు కాలేజీలలో హాస్పిటలలో స్కూళ్లలో చట్టాలపై అవగాహన తెలియజేస్తూ ఉండే క్రమంలో గవర్నమెంట్ వారు గుర్తి ంచి హైకోర్టు న్యాయమూర్తి మాకు జిల్లాలలో పారా లీగల్ వాలంటీర్లుగా ఎంపిక చేసినందుకు హైకోర్టు జడ్జి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో చట్టాలపై ప్రజలకు ఇంకా వేగవంతంగా తెలుసుకునేందుకు కృషి చేస్తాం సార్ అని చెప్పటం జరిగినది ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ టీం

# జనజీవన స్రవంతిలో కలసి.. మెరుగైన జీవితాన్ని గడపండి

- మావోయిస్టులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పిలుపు..
- నలుగురు ఏరియా కమిటీ సభ్యులు.. దళ సభ్యురాలు లొంగుబాటు..




చర్ల డిసెంబర్ 28 (నిజం న్యూస్ ) మావోయిస్టు జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితాన్ని గడిపే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పిలుపునిచ్చారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు ఏరియా కమిటీ సభ్యులు. దళ సభ్యురాలు శనివారం ఎస్పీ ముందు లింగిపోయారు పూనెం పా క్లి.( 27). 2) ఎట్టి దేవా అలియాస్ బాలు(21) ఎర్రంపాడు చర్ల మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 3) మడకం ఉంగి అలియాస్ గంగి. (22) చర్ల మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. రవ్వ సోమ( 25). ఎర్ర పల్లి పామేడు బీజాపూర్ జిల్లా చతీష్ గడ్. ఈ నలుగురిపై నాలుగు లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు 5) మడివి గంగి(23 ) రాచపల్లి పామిడి పిఎస్ బీజాపూర్ జిల్లా చతీష్ గడ్. లక్ష ఉన్నట్లు తెలిపారు.. వీరు పలు విధ్వంస దాడులలో పాల్గొన్నారు 2022లో కుర్నపల్లిలో ఇర్పారాముడు హత్య ఘటన. 2024 చెన్నాపురం లో నీల్సొ అలియాస్ రాధా హత్య ఘటనలో. 24 మంది భద్రతా సిబ్బంది చనిపోయిన ఘటనలో. 2024 జనవరిలో ధర్మారం చింతవాగు సిఆర్పిఎఫ్ క్యాంపు పై దాడి. లో పాల్పడ్డట్టు తెలిపారు వీరిపై ప్రభుత్వం ప్రకటించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తరఫున జిల్లా పోలీసులు కల్పిస్తున్న సౌకర్యాలు గ్రహించి మెరుగైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టులు పార్టీ అగ్ర నాయకులు తమపై చూపుతున్న వివక్షతను గ్రహించి ఎల్లా పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు

# మణుగూరులోసిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలులో పాల్గొన్న మ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

## - కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు...





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామానుజరం గ్రామంలో నిర్వహించిన సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుల్లోజు అయోధ్య ,షాబీర్ పాష అనంతరం అమరవీరుల స్మారక స్థూపం మరియు సిపిఐ జెండాను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలకు హాజరు కావడం చాలా సంతోషకరమని కమ్యూనిస్టు పార్టీ అంటే పేద ప్రజల హక్కుల కోసం పోరాడే పార్టీ అని నాకు కమ్యూనిస్టు పార్టీ అంటే ఎంతో అభిమానం అని నేను విద్యార్థి దశలో కమ్యూనిస్టు పార్టీలో అనేక ఉద్యమాలను చేసి ఎంతో మంది విద్యార్థులకు అనేక సేవలు అందించానని కమ్యూనిస్టు సిద్ధాంతాలంటే ఎంతగానో గౌరవం అని తెలియజేశారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య పేద ప్రజల కొరకు అనేక పోరాటాలు చేసినటువంటి ఒక గొప్ప నాయకుడని తెలియజేశారు నా గెలుపులో పాలుపంచుకున్న కమ్యూనిస్టు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని తెలియచేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనిసాంబశివరావు ,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య షాబీర్ పాషా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయండి



తిరుమలాయపాలెం డిసెంబర్ 28 నిజం చెప్పుతాం న్యూస్ ,,2013లో వివిధ కారణాల వలన విడిపోయిన న్యూడెమోక్రసీ లు నేడు విలీనం అవ్వాలనుకోవడం ఉత్సాహవంతమైన పరిణామ%శీ%అని ఈ విలీన సభను జయప్రదం కోరుతూ తిరుమలాయపాలెం మండలం పాలేరు డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో కార్యకర్తలు శ్రేణులు బయలుదేరడం జరిగింది ఈ సందర్భంగా నీ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం అర్ధవలస అర్థ భూస్వామి వ్యవస్థని కి వ్యతిరేకంగా పోరాటం చేయాలనిదేశంలో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను అరిగోస పెడుతున్నారని, సామ్రాజ్యవాద కంపెనీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని, మతం పేరుతో చిచ్చు పెట్టి మనుషుల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తు నరహంతక పాలన కొనసాగిస్తున్నారనివిమర్శించారు. రచయితలను,మేధావులను, కళాకారులను, హక్కుల నేతలను నక్సలైట్లంటూ అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారని ఆవేదన చెందారు. ఇటువంటి పరిస్థితులలో దేశంలో ఉన్న విప్లవలన్నీ కలవాలని, ప్రజలందరిని సమీకృతం చెయ్యాలని కోరారు. అందులో భాగంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రెండు విప్లవ పార్టీలు డిసెంబర్ ఈరోజు 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనం అవుతున్నాయని తెలిపారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రజా యుద్ధ పంధా ప్రతిఘటన పోరాటలను మరింత ముందుకు తీసుకుపోవడానికి ఈ కలయిక దోహదపడుతుందని అన్నారు. ప్రజలు,ప్రజాస్వామికవాదులు, రెండు న్యూడెమోక్రసీ పార్టీల కార్యకర్తలు 28న జరిగే సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు మహంకాళి ఉప్పలయ్య గొర్రెపాటి వీరస్వామి పోలపొంగు నాగయ్య బాల వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్కే సుబహాన్ రాడ్ బెండింగ్ జిల్లా కార్యదర్శి పటేల్ అప్పారావు లింగయ్య బ్రహ్మచారి శ్రీకాంత్ షబ్బీర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## - సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు..
## - టోకెన్ సమ్మెకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్..




కరకగూడెం, డిసెంబర్ 28(నిజం న్యూస్):మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె రెండవ రోజు, బిఆర్ఎస్ పార్టీ మద్దతు పలికింది. జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తానని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తానని కనీస వేతనాలు అమలు చేస్తానని గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు హామీ ఇచ్చారని సంవత్సరం కవస్తున్న అమలు చేయకపోగా రావలసిన జీతాలు నెలనెలా ఇవ్వకపోగా నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడం దుర్మార్గమని అన్నారు నెలల తరబడి కార్మికులకు జీతాలు రాక కుటుంబాన్ని నడపలేక అప్పుల భారం తో కార్మికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు గ్రామాలను గ్రామ ప్రజలను పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా ఉంచుతూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవట్లేదని విమర్శించారు కొవిడ్ కాలం లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కోవిడ్ తో చనిపోయిన వారిని కుటుంబం ముట్టుకోకపోయినా గ్రామపంచాయతీ కార్మికులు ప్రాణాలను అడ్డుపెట్టి దాహన సంస్కారాలు చేసిన చరిత్ర కార్మికులకు ఉందని అట్లాంటి కార్మికులను వారి శ్రమను గుర్తించకపోవడం వారికి వేతనాలు పెంచకపోవడం సరికాదని అన్నారుఇప్పటికే పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని అధికారులకు ఎంపీలకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని అన్నారు. అందుకే గ్రామపంచాయతీ కార్మికులు టోకెన్ సమ్మె చేయడం జరుగుతుందని ఈ సమ్మె చేయడానికి కారణం ఈ ప్రభుత్వమేనని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అందరినీ పర్మినెంట్ చేయాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని గ్రామపంచాయతీలకు ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్స్ పరిష్కారం చేయకుంటే రానున్న కాలంలో నిరవదిక సమ్మె కైనా సిద్ధమవుతామని ఈ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొమరం కాంతారావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ఊరకే రామనాథం, పాయం నరసింహారావు, కొమరం రాంబాబు, శ్రీను గ్రామపంచాయతీ కార్మికులు గుమ్మడవెల్లి కృష్ణ, ఉప్పలి సాంబశివరావు, ధనుంజయ్, కల్లూరి రమేష్, సాంబశివరావు, ప్రశాంత్, శంకర్, వీరస్వామి, సురేష్, నరసింహారావు, తిరుపతి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దూపకుంటలో ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 28 నిజం చెప్పుతా%శీ% గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి దూపకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇంటింటా సర్వే పరకాల శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ ) ఆధ్వర్యంలో దూప కుంటలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఇంటింటా చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు 6 గ్యారంటీల పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇంట్లో ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించాల నే ప్రజా పాలన ప్రభుత్వం నిర్ణయం ప్రతి గ్రామంలో ఇందిరామరాజు ఇంటింట సౌభాగ్యం అనే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంతో ముందుకు సాగుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు ఎల్లాపురం భరత్ పసునూరి శ్రావణ్ కుమార్ సూచన శ్రీలత శ్రీనివాస్ ఆకారపు రమ రవి అనుముల నరసింహారెడ్డి ఎండి జానీ మధు కోటేశ్వర్ కృష్ణంరాజు వసంతపురం గ్రామ పార్టీ అధ్యక్షులు గుండెకారి రవి దుపగుంట గ్రామపతి అధ్యక్షులు జనులు బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో నిర్లక్ష్యానికి గురవుతున్న జల్లి గ్రామం



### - ఇందిరమ్మ కమిటీ సభ్యులు వంగపండ్ల చిన్న రాజు యాదవ్

చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 28(నిజం చెపుతాము ) తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ మొదటి విడతలో సొంత స్థలం ఉన్న నిరు పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుంది.తొలి సంవత్సరంలో నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవ రెడ్డి గారు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లను కేటాయించారు. మొత్తంగా 4.5 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులను విడుదల చేస్తారు. ఈ నిధులను నాలుగు ధపాలుగా జమ చేస్తారు.ప్రతి 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్‌ను ఏర్పాటు చేశారు. ఒక సర్వేయర్ రోజుకు కనీసం 20 దరఖాస్తులను సర్వే చేయాలని టార్గెట్‌గా పెట్టారు. కానీ చెన్నారావుపేట మండలంలో జల్లి గ్రామంలో సర్కార్ లక్ష్యానికి అనుగుణంగా మండల అధికారులు సర్వే పనులను నిర్లక్ష్యం చేస్తూ గ్రామ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు.యాప్ సర్వే పనులను సకాలంలో పూర్తి చేయవలసిందిగా కలెక్టర్ చెన్నారావుపేట మండల అధికారులను వెంటనే ఆదేశించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు వంగపండ్ల చిన్న రాజు యాదవ్ కోరుతున్నారు

# ఆన్లైన్ గేమ్ పేరుతో మోసపోయిన ఒక గవెర్నమెంట్ ఉద్యోగి

నిజం చెపుతాం. రామగుండం డిసెంబర్ 28.తేది: 24-12-2024 రోజున, పెద్దపల్లి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి 1,36,96,290 రూ. మోసపోయిను అని, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కి రాగా.. డిజి.షికా గోయల్ మేడం ఆదేశాల మేరకు,మరియు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజీ ఆదేశాల మేరకు, వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ, డి.ఎస్.పి యం.వెంకటరమణ మరియు,ఇన్స్పెక్టర్ జె. కృష్ణమూర్తి,కేసు నమోదు చేసి పరిశోదన ప్రారంబించి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడుని మంచిర్యాల బస్టాండ్ నందు పట్టుకొని, విచారించగా.. మహమ్మద్ అబ్దుల్ నయీం, సన్నాఫ్, మహమ్మద్ అబ్దుల్ రహీం 30, వయస్సు: సంవత్సరాలు,కులం: ముస్లిం,వృత్తి: ఎక్సైజు కానిస్టేబుల్ (ఆర్/ఓ. హౌస్ నెంబర్, 3-5-69/1), ఇందిరా నగర్,మస్జిద్ కార్నర్,రామగుండం, పెద్దపల్లి జిల్లా, తెలంగాణా రాష్ట్రం. ఇతడు డి ఏ ఎఫ్ ఏ బి ఈ టి యాప్ ద్వారా..డబ్బులు ఇన్వెస్ట్ చేస్తున్న అని చెప్పి, తనకు ఎక్కువ మొత్తం లో ప్రాఫిట్ వస్తాయని నమ్మించి,తరచూ డబ్బులు వేయించుకొని వాటిని అతని అవసరాల కోసం వాడుకొన్నాడు.అంతే కాకుండా షేర్ మార్కెట్ లో కూడా డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేస్తే డబ్బులు బాగా వస్తాయని చెప్పి, డబ్బులు తీసుకున్నాడు,అట్టి నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ డి.ఎస్.పి యం.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఎవరు కూడా ఆన్లైన్ గేమ్స్,షేర్ మార్కెట్ ను నమ్మి మోసపోకూడదు. మరియు సులభంగా డబ్బులు వస్తాయని నమ్మి ఎటువంటి ఆన్లైన్ యాప్స్ లో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేయకూడదు. మరియు సైబర్ మోసాలకు గురవకుండా.. జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు.



# హిట్ అండ్ రన్ కేసుల పురోగతిపై చర్చ...

### - సురేష్.సీనియర్ అండ్ సివిల్ జడ్జి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28,( నిజం న్యూస్)హిట్ అండ్ రన్ కేసుల పురోగతిపై చర్చజిల్లా కోర్టు ప్రాంగణంలోసమావేశంఅవకాశాన్ని వినియోగించుకోవాలనిజడ్జి సురేష్ సూచన.ప్రతి రెండు నెలలకు ఒకసారి సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మహబూబాబాద్ కన్వీనర్ గా, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు మహబూబాబాద్, తొర్రూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మెంబర్లుగా ఉండే ఈ కమిటీ కన్వీనర్ అధ్యక్షతన సమావేశమై హిట్ అండ్ రన్ కేసుల విషయంలో పురోగతి గురించి చర్చించి తగు నివేదికను హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీకి పంపబడును. ఈ సందర్భంగా జడ్జి సురేష్ మాట్లాడుతూ, ఈ విదంగా తెలియజేయడం జరిగింది.రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు మహబూబాబాద్, తొర్రూరు వారు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్లు మెంబర్లుగా ఉన్నారు. కమిటీ ప్రతి రెండు నెలలకు ఒకసారి కన్వీనర్



అధ్యక్షతన సమావేశమై హిట్ అండ్ రన్ కేసుల విషయంలో ప్రోగతి గురించి చర్చించి తగు నివేదికను హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీకి

పంపబడును.హిట్ అండ్ రన్ కేసులు అంటే గుర్తుతెలియని వాహనాలు తగిలి చనిపోయిన వ్యక్తులు సంబంధీకులు పోలీవారిని సంప్రదిస్తే వారు ప్రధమ సమాచార నివేదికతోపాటు బాధితుని వివరాలను రెవెన్యూ డివిజన్ అధికారులకు పంపిస్తే, వారు రెండునెలలకు ఒకసారి జరిగే సమావేశంలో చర్చించి పూర్తి సమాచారాన్ని జిల్లా కలెక్టర్ కు పంపిస్తే వారు పరిశీలించి బాధితుని తరుపు వారికి కేంద్ర ప్రభుత్వం తరుపున వచ్చే 2లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించబడును. బాధితుల తరుపు బంధువులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ విషయంపై అవగాహన ఉన్నవారు ఇతరులలో చైతన్యం కల్పించాల్సిందిగా జడ్జి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తిరుపతిరావు, మహబూబాబాద్ తొర్రూరు రెవెనుడివిజనల్ కార్యాలయఅధికారులుపాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి...



### - పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి.
### - గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి బండ్ల అప్పి రెడ్డి డిమాండ్.
### - పంచాయితీ సిబ్బంది కలెక్టరేట్ ఎదుట ధర్నా.
### - సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28,( నిజం న్యూస్)గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి బండ్ల అప్పి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గ్రామపంచాయతీ ఉద్యోగుల ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బంది తమ డిమాండ్లు నేరవేర్చాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, 51వ నెంబర్ జివోను సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, బకాయి వేతనాల చెల్లింపులలో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అనేక రూపాల్లో ఉద్యమాలు చేసి టోకేన్ సమ్మెకు దిగామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేని యెడల జనవరి 4వ తేదీ తర్వాత ఎపుడైనా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా పంచాయతీ కార్యాలయంలోని డిఎల్పిఓ కనకదుర్గ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు ఎండి మొహినుద్దీన్, బొల్లం ఎల్లయ్య, ఉపేంద్ర చారి, నాగేశ్వరరావు, లతీఫ్, అశోక్, దస్తగిరి, దాసు, కనక లక్ష్మి, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ జీ -1 జిఎం కి, వినతి పత్రం అందజేసిన ముస్తఫా...

నిజం చెపుతా%శీ%. రామగుండం డిసెంబర్ 28. డీడీఎంఎస్ నిబంధనలకు లోబడే బ్లాస్టింగులను నిర్వహించాలని అర్ జీ-1 జి ఎం కి,వినతిపత్రం అందజేసిన, 44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ఎండీ. ముస్తఫా.ఓపెన్ కాస్ట్ 5లో బొగ్గును వెలికి తీసేందుకు జరుపుతున్న బ్లాస్టింగులు డీడీఎంఎస్ నిబంధనలకు లోబడే ఉండాలని, దాంతోపాటుగా ప్రభావిత డివిజన్ల లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించాలని, మరియు వివిధ సమస్యలపై రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,ఆదేశాల మేరకు 44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్,ఎండి ముస్తఫా,ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ ని కలిసి, వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎండి ముస్తఫా మాట్లాడుతూ...వివిధ వర్గాల ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిగణలోనికి తీసుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,వాటి పరిష్కారానికై ఆదేశించడంతో పాటు, ఒసిపి-5 ప్రాజెక్టులో డిడిఎంఎస్ షరతుల పరిధి మేరకే బ్లాస్టింగులను నిర్వహించాలని, దానితోపాటుగా ప్రభావిత డివిజన్లో వివిధ సమస్యలపై ఆర్జీ -వన్ జీ ఎం. లలిత్ కుమార్ కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించడంతో పాటు,త్వరితగతిన సమస్యలు పరిష్కారానికై సంబంధిత అధికారులకు వెనువెంటనే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ముఖ్యంగా ప్రతిరోజు నిర్వహించే బ్లాస్టింగ్ ల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి దృష్టికి తీసుకువెళ్లగా సత్వరమే డి.డి.ఎం.ఎస్ నిబంధనలకు లోబడి బ్లాస్టింగ్లు నిర్వహించాలని, సంభందిత అధికారులకు ఫోన్లో ఆదేశాలు జారీ చేయడం జరిగిందని,గతంలోనే ప్రభావిత డివిజన్లో వివిధ సంక్షేమ కార్యక్రమాలు తోపాటు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ముమ్ముందు అలాంటి కార్యక్రమాలు రెట్టింపు చేస్తామని,నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఉచిత కుట్టు శిక్షణ శిబిరాలు,వాల్వో డ్రైవర్ల ట్రైనింగు మరియు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పిస్తున్నామని,అతి త్వరలో మరెన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని,ఆర్జీ -వన్ జి.ఎం.లలిత్ కుమార్ తెలిపారని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓసి క్లబ్ ను ప్రభుత్వం స్వాధీనంకై తెల్ల జెండాలు పాతిన సిపిఐ నేతలు...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28,( నిజం న్యూస్).సిపిఐ ఆధ్వర్యంలో రెండు ఎకరాలు 50 కోట్ల విలువ చేసే స్థలాన్ని, అది ఓసి క్లబ్ కాదు, ముమ్మాటికీ ప్రభుత్వ క్లబ్ సాక్షా ఆధారాలతో సిపిఐ మున్సిపల్ ఫోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి నాయకత్వంలో మహబూబాద్ ప్రభుత్వ క్లబ్ సాధన ఉద్యమం. మున్సిపాలిటీ, జిల్లా యంత్రాంగం ,రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే -ఎంపీలు చొరవ చూపాలని సిపిఐ ఫ్లోర్ లీడర్ విజ్ఞప్తి.6-4-1/1 ప్రభుత్వ క్లబ్ ఆధారంతో రూపొందించిన కరపత్రాల కు నేటి సిపిఐ ఉద్యమానికి ప్రజల నుండి విశేష స్పందన ఆందోళన వెన్ను తట్టి అభినందిస్తున్న ప్రజలు. ఈ ఆందోళన ఉద్దేశించి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ, మహబూబాద్ ప్రభుత్వ క్లబ్ పేరుతో నాటి కలెక్టర్ మౌల్వి అబ్దుల్ బాసిత్ ఖాన్ సాహెబ్ ఆన్ ఫోర్త్ అబాన్ 1340 ఫస్లి (పాసి భాషలో సంవత్సర తేదీ) ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం అక్టోబర్ 27 1930 రోజున శంకుస్థాపన ఫౌండేషన్ చేసినారు అన్నారు మేజర్ గ్రామపంచాయతీగా మానుకోట తాలూకా కేంద్రంగా ఉన్న సమయంలో అప్పుడున్న రాజకీయ పరిస్థితులు పూర్వ రంగంలో నాటి రాజకీయ ఆర్థిక పలుకుబడి కలిగిన కొందరు మహబూబాద్ క్లబ్ ను ఆఫీసర్ ఓసి క్లబ్ గా చలామానంలోకి తెచ్చి ఆర్థిక అట్టి ప్రభావిత శక్తులను వ్యక్తులకు అడ్డాగా ఉండేటివి అని అన్నారు 6-4-1/1 నెంబర్ తో నాడు ఉండేదన్నారు, అది ఓసి క్లబ్ కాదు ముమ్మాటికి అది మహబూబాద్ ప్రభుత్వ క్లబ్ అని ఆనాడు 2017 సంవత్సరంలోనే సి మొట్టమొదటి సిపిఐ మున్సిపల్ ఫ్లో లీడర్ బి అజయ్ సారధి రెడ్డి గ్రామపంచాయతీ మున్సిపాలిటీ రికార్డులతో ఉన్న వివరాలను ఆధారాలతో బహిర్గతం చేసి ధర్నాలు ఆందోళనలు చేపట్టడం జరిగింది అన్నారు .2018 సంవత్సరంలో సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన సమగ్ర సమాచారం సాక్ష్యాలు కల్లేదులుగా ఉన్న నాటి బాధ్యులు ఎవరు కూడా చర్యలు తీసుకోలేదు అన్నారు. సుమారు 2011 2012 సంవత్సర కాలంలో ఈ క్లబ్ ప్రజా అవసరాలకు వినియోగించాలని నాటి వరంగల్ ఉమ్మడి జాయింట్ కలెక్టర్ వాకాటి కరుణ గారు పోలీస్ రెవిన్యూ ఉన్నతాధికారులకు దృష్టికి తెచ్చిన సందర్భంలో వారు స్వయంగా ఈ స్థలాలను కూడా పరిశీలించడం జరిగిందన్నారు, 2021 2022 సంవత్సరంలో రామ్ మందిరం నుండి క్లబ్ వరకు రోడ్డు విస్తరణ వెడల్పులో భాగంగా అనేక ఏళ్లుగా గుంజీలు తోపుడుబండ్లు ఏర్పాటు చేసుకొని వారి జీవనోపాధి పోతున్నందున ఇట్టి చిరు వ్యాపారులు వీధి కార్మికులు గుంచి దారులకు ఇతరులకు ప్రత్యామ్నాయంగా ప్రధాన రోడ్డు వెంబడి వ్యాపార సముదాయ భవనాలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పదాల రోడ్డు అన్నీ వైపులా నిర్మించి శాశ్వత పరిష్కారం చేయాలని మిగిలిన స్థలంలో కళాక్షేత్రం మినీ ఇండోర్ స్టేడియం కు గాని ఇతర ప్రజా అవసరాలకు వినియోగించాలని అప్పటి కలెక్టర్ శివలింగయ్య కి కమిషనర్ స్థానిక



ప్రజాప్రతినిధులకు ప్రదర్శనగా వెళ్లి విన్నపించడం జరిగింది అన్నారు గత పదిహేనులుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అధికారులు చేష్టలుడికి చూశారే తప్ప ఇట్టి ప్రభుత్వ క్లబ్ ను స్వాధీనం చేసుకోవడం శోచనీయం అన్నారు, 2011 సంవత్సరంలో మహబూబాద్ మున్సిపాలిటీ 2017 సంవత్సరం జిల్లా కేంద్రంలో మారిన విషయం మన అందరికీ విధితమే .ఈ క్రమంలో మహబూబాద్ నడిబొడ్డున ఉన్న సుమారు రెండు ఎకరాల విశాలమైన సుమారు 50 కోట్ల రూపాయలు విలువచేసే ఈ స్థలాన్ని కొన్ని శక్తులు హస్తగతం చేసుకునే చర్యలు పూనుకున్నాయి .వీరికి అండగా నాటి ముగ్గురు కీలక టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అయిన నియోజకవర్గ ముఖ్య ప్రజా ప్రతినిధులు ఒకరు మున్సిపాలిటీ బిఆర్ఎస్ పాలకపక్ష ప్రధాన ప్రతినిధులు ఇద్దరూ కను సన్నల్లో చాప క్రింద నీరులా లోపల యంత్రాంగం నడిపి భారీ స్కెచ్ వీసారన్నారు ఓసి క్ల పేరుతో చలామణి అయ్యే పెద్దలకు ఆ ముగ్గురు డిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కీలక అధికారి వారితో ఒక రూపాయి కారప్ప ఒప్పందం చేసుకొని కంచే చేను మేసిన చందంగా క్లబ్ ఆధ్వర్యంలో సలహాలు ఇచ్చినారన్నారు. అంతే కాకుండా ఓసి క్లబ్ బాధ్యులం అంటూ చెలామని అయ్యే కొందరి ఓసి క్లబ్ అభివృద్ధి కమిటీ వేసి దానికి మహబూబాద్ టిఆర్ఎస్ మున్సిపల్ పాలకపక్ష ప్రధాన ప్రతినిధి ఇట్టి ఓసి క్లబ్ అభివృద్ధి కమిటీ చైర్మన్గా పత్రికాముఖంగా ప్రకటించారు. ఈ కమిటీపై సిపిఐ ప్రశ్నించడం ఆక్షేపించడంతోపాటు ప్రజాక్షేత్రం నుండి విమర్శలు రావడంతో అనివార్యంగా ప్రధాన ప్రజా ప్రతినిధి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాతే మాజీ సీఎం కేసీఆర్ గారిడి జీవో నెంబర్ 34 ఇచ్చి ప్రకటించిన రూపాయలు 50 కోట్ల అభివృద్ధి పనిలో భాగంగా ఈ క్లబ్ స్థలాన్ని ఎంపిక చేయకుండా ప్రస్తుత మహబూబాద్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కళాక్షేత్ర నిర్మాణానికి ఎంపిక చేసే టెండర్లు పిలిచినారు. అన్నారు. అంతేకాకుండా ఈ తహసీల్దార్ కార్యాలయాన్ని వేరే ప్రాంతానికి మార్చే నిర్ణయాలు కూడా చేసినారన్నారు. అయితే విధులు మాత్రం రాలేదు. అంతేకాకుండా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఓడిపోవడం టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు గెలవక పోవడంతో పనులు ప్రారంభం కాలేదన్నారు. 50 కోట్ల రూపాయలు విలువ చేసే సుమారు రెండు ఎకరాల్లో ఉన్నాయి. విశాలమైన ప్రభుత్వ క్లబ్ స్థలంను మహబూబాబాద్ మున్సిపాలిటీ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం నూతన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి స్వాధీనం చేసుకోవాలన్నారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ తగిన చొరవ చూపాలనికోరుతున్నామన్నారు. అందరి అభిప్రాయాలు అఖిలపక్ష సలహాలు తీసుకొని మహబూబాద్ మున్సిపాలిటీ జిల్లా కేంద్రానికి స్థలమునుకంగా ఉండే ఒక బృహత్తర బహుళ ప్రజా ప్రయోజన నిర్మాణం చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు, లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వానికి క్లబ్ స్వాధీనం అయ్యేంతవరకు పోరాటం ఆగదని బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్ చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా, కేదాసు రమేష్, మేక వీరన్న, ఎండి మహమూద్, వంకాయలపాటి చిరంజీవి, మాలోతు రవీందర్, తోట రాజకుమారి, ఎర్రోజు పద్మ, పురం భాగ్యమ్మ, మంద శంకర్, తండా శ్రీనాథ్ ,నక్క నాగార్జున, మిరియాల మల్లికార్జున్, తోట రమేష్, బల్లెం శ్రీకాంత్, మెతుకు కుమార్, కొండమీది రవి, హర్షవర్ధన్, వికాస్, ముడుసు రాణి, కొండమీది రవి, దొనికిని రమేష్, నటరాజు, జానీ, బోల్ల భద్రయ్య, గార రవిచంద్రబోస్, తండ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల ముందు వినతి పత్రం ఉంచిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



### - మహంకాళి వీరన్న, సమగ్ర శిక్ష మహబూబాద్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28,( నిజం న్యూస్).సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో భాగంగా ఈరోజు ఐదు కిలోమీటర్ల పాదయాత్రను స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి అనంతద్రి టెంపుల్ శ్రీ వెంకటేశ్వర స్వామి అనంతరం కి పాదయాత్రగా వెళ్లడం జరిగింది .23 రోజులుగా సమ్మె చేస్తున్న మేము 300 మందిని పాదయాత్రగా బయలుదేరి అనంతద్రి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని దేవుడి పాదాల వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క వినతి పత్రాన్ని ఉంచడం జరిగింది. ఆ దేవుడు కనికరించి రాష్ట్ర ముఖ్యమంత్రి మనుషులు కరిగించి మా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసే విధంగా సీఎం మనసు మార్చాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరం ముక్క ఖండంతో ప్రార్థించడం జరిగింది ఎర్రటి ఎండలో పాదయాత్రగా బయలుదేరి ఐదు కిలోమీటర్లు నడిచి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న 16 కేజీబీవీల ప్రత్యేక అధికారినిలు ఓకే మున్ని, బాబులాల్ రవి, ప్రభాకర్, అనిల్, బిక్షపతి, స్వాతి, రాజశ్రీ , జిల్లా కమిటీ అదేవిధంగా వివిధ విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిట్స్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘన నివాళి



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 28: స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో భారత మాజీ ప్రధానమంత్రి మరియు తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ కి విద్యార్థుల సమక్షంలో స్థానిక ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశం ఒకానొక దశలో ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో అప్పటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావుతో కలిసి భారతదేశాన్ని ఆర్థికపరంగా గాడిలో పెట్టారని, 2014లో ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజల కోరికను తీర్చి 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారని, అలాంటి మహానుభావుడు మన మధ్యలో లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన మరణం భారత సమాజానికి తీరని లోటని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ తెలియజేశారు. భారత ప్రభుత్వ ఆదేశాల అనుసారం పాఠశాలలో ఏడు రోజులు సంతాప దినాలుగా పాటిస్తామని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు మౌనం పాటించారు.

## శరనుఘోషతో శబరిమళ బయలుదేరిన అయ్యప్ప స్వాములు



ఏటూరునాగారం డిసెంబర్28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెంలో నలభై ఒక్క దినముల పాటు అయ్యప్ప స్వామి మాలధారణ ధరించి నియమ నిష్ఠలతో అయ్యప్పకి పూజలని చేసి శనివారం గురు స్వామి అల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామాలయంలో గుడిలో ఇరుముడులు కట్టుకుని అయ్యప్ప శరణు ఘోష తో శబరిమళకి అయ్యప్ప స్వాములు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఇరుముడి స్వాములతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీలో భారీగా చేరుతున్న నర్సంపేట నియోజకవర్గ యువత

### - డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 28(నిజం న్యూస్ ) నర్సంపేట నియోజకవర్గంలో బిజేపి పార్టీ లో చెన్నరావు పేట్ మండలం కాల్ నాయక్ తండ నుండి యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు అధ్వర్యంలో కాల్ నాయక్ తండ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు గుగులోత్ నరేష్, బానోత్ రవి, బానోత్ రమేష్ గార్లు బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారం బిజెపిదే అని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజల తరపున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని నర్సంపేట గడ్డమీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకేస విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్ బిజెపి నాయకులు అబ్బరబోయిన రాజు, ప్రవీణ్, గార్లు పార్టీ నాయకులు, యువ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## హామీ మేర గీత కులాలకు 10 శాతం మద్యం దుకాణాలను కేటాయించాలి..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 28: రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం గీత కులాలకు, గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయిస్తూ ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు, మద్యం దుకాణాలు కేటాయించి మూడు నెలలైనా ఇంతవరకు గీత కులాలకు చెందిన 10 శాతం మద్యం దుకాణాల కేటాయింపులపై పాలసీ రూపొందించ పోవడం పట్ల ఆ సంఘ నేతలు అసహనం వ్యక్తం చేశారు. శనివారం కాకినాడలోని రామారావు పేటలో ఉన్న కేంద్ర శెట్టిబలిజ కమ్యూనిటీ హాలులో శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా మద్యం దుకాణాలను గీత కులాల వారికి 10 శాతం కేటాయించాలని కోరుతూ ఒక కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కర్రి గోపాలకృష్ణలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీగా 10 శాతం మద్యం దుకాణాలను గీత కులాలకు కేటాయిస్తామంటూ వాగ్దానం చేసిందన్నారు. ప్రభుత్వం దీనిపై ఎంతవరకు ఎటువంటి పాలసీను ప్రకటించక పోవడం తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సీఎం, ఆ శాఖ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. వచ్చే సంక్రాంతిలోపు 10 శాతం మద్యం దుకాణాల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి తమకు న్యాయం చేయాలని రాయుడు, కర్రిలు కోరారు. 10 శాతం దుకాణాల కేటాయించి గీత కులాలు గీత కార్మికుల మన్ననలను కూటమి ప్రభుత్వం పొందాలని నాగేశ్వరరావు, గోపాలకృష్ణలు సూచించారు. ఈ సమావేశంలో శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం నాయకులు రాయుడు సుధాకర్, దొడ్డి వీరేంద్ర, రాయుడు దుర్గ, కాలా సత్తిబాబు, రాయుడు సత్యనారాయణ, శాంతి, కొండా వినాయక్, చింతాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గార్ల మండలానికి చెందిన మహిళ మహబూబాబాద్ కోర్టు నందు ఏజిపిగా నియామకం



గార్ల, డిసెంబర్ 28, నిజం న్యూస్ మహబూబాబాద్ కోర్టు నందు,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు, ఏజిపి గాగార్ల మండలం గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన తాటిపాముల సునీత నియమిస్తూరాష్ట్ర ప్రభుత్వ పక్షాన న్యాయశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.సునీత లాయర్ గా మహబూబాబాద్ కోర్టు నందు సుమారు పది సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ఒక మహిళ ఏజీపీగా నియామకం కావడం,అందులో గార్ల మండలానికి చెందిన లాయర్ సునీత ఎన్నిక కావడం పలువురు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులు అభినందనలు తెలిపారు.

## ఆంధ్ర షిరిడి సాయినాధునికి మొక్కు చెల్లించుకున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి సోదరి విజయలక్ష్మి





నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి డిశంబర్ 28 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలో శ్రీ షిరిడి సాయి మందిరంలో అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులుగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా ఆయన సోదరి శ్రీమతి తేతల విజయలక్ష్మి"పాలకోవ" తో తులాభారం వేసి మొక్కు చెల్లించుకున్నరు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర షిరిడి సాయిగా పేరుగాంచిన ఈ గుడిలో మనస్ఫూర్తిగా కోరుకున్న కోర్కెలు సాయినాధుడు నెరవేరుస్తాడని, తను కూడా అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యుడుగా తన సోదరుడుగెలుపొందాలనిమొక్కుకున్ని అనుకున్నవిధంగానే ఆకోరిక నెరవేరడంతోమొక్కుచెల్లించుకున్నామ ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు,అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు,బిక్కవోలు మండల నాయకులు, బలభద్రపురం గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఒంటరిగా ఉన్న మహిళపై దాడి చేసిన భూక్య దేవదాసు పై ఫిర్యాదు చేసిన భూక్య సాంబి



చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 28(నిజం చెపుతాము ) చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామ పరిధిలోని రాంసింగ్ తండాకు చెందిన భూక్య సాంబి నల్లబెల్లి మండలం రామన్ తండాలో తమ తోటి కోడలు యకమ్మ తల్లి మరణించడం జరిగింది. ఆ మరణానికి వెళ్లి వస్తున్న తను అక్కల్ చెడ గ్రామంలో ముత్యం యాకయ్య కిరాణం నందు తంసప్ తాగుతూ తుండగా అదే దుకాణం ముందు ఉన్న భూక్య దేవదాస్ తనను చూసి అసభ్య పదజాలంతో బూతులు తిడుతూ దుర్భాషలాడినాడు అట్టి విషయంలో షాపు యజమాని యాకయ్య కలుగజేసుకొని మందలిచ్చినప్పటికీ వినకుండా చెరువు కట్టపై ఒంటరిగా వెళుతున్న తనను దుర్గమ్మ గుడి దాటినంక బండి ఆపి నానా బూతులు తిడుతూ నిన్ను చంపుతా ఎవడు అడ్డం వస్తాడో చూస్తా అంటూ తనపై దాడి కి పాల్పడడం జరిగింది. అంతలో ఎవరో బండి వేసుకొని అటువైపు వస్తున్నది చూసి పరారైనాడు. ఈ విషయాన్ని తన కుమారునికి ఫోన్ చేసి పిలిపించుకొని తనపై దాడి చేసిన భూక్య దేవదాసు పై చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధిత మహిళ భూక్య సాంబి తెలిపారు.

## నిర్ణీత గడువులోపు సర్వేలను పూర్తి చేయాలి

### - కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 28:-.ఎస్సీ కులగణన సర్వే నివేదిక సంబంధించిన తుది జాబితాను వచ్చే నెల పదో తేదీ నాటికి సిద్ధం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ఆదేశించారు. శుక్రవారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో పలు అంశాలపై జరిగిన సమీక్ష, శిక్షణ కార్యక్రమాల్లో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ భావన మాట్లాడుతూ.. ఎస్సీ కులగణన సర్వేకు సంబంధించి ఎవరి నుంచైనా ఎటువంటి అభ్యంతరాలున్నా ఈనెల 31వ తేదీలోపు స్వీకరించాలని, ఆరో తేదీ నాటికి తుది జాబితాను సిద్ధం చేయాలని, పదో తేదీ నాటికి తుది జాబితాను ఫైనల్ లిస్టును ప్రచురించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు, వీఆర్ఓలు, వార్డు ఎమినిటీస్, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఎంఎస్ఎంఈ ఆన్‌లైన్ చేయడంపైనా కమిషనర్ పలు సూచనలు చేశారు. మిస్సింగ్ సిటిజన్స్‌ను హౌస్ హోల్డ్స్‌గా నమోదు చేసే విషయంపైనా చర్చించారు. ఈ మూడు సర్వేల విషయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత గడువులోపు ఈ సర్వేలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలి

### -జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి



తొర్రూరు డిసెంబర్ 28(నిజం చెప్పుతాం)పేద విద్యార్థుల ఉన్నతికి అందరూ కృషి చేయాలని జిల్లా విద్య అధికారి రవీందర్ రెడ్డి అన్నారు.లైన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుణి అధ్యక్షురాలు మాధవ పెద్ది వాణి ఆధ్వర్యంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్,సేవ్ గర్ల్ చైల్డ్ 320ఎఫ్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎస్.నాగవాణి పుట్టినరోజు సందర్భంగా నాగవాణి స్వగ్రామం మాటేడు చెప్పి హెచ్ ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఇఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు దగ్గరికి వస్తున్నాయని,జాగ్రత్తగా చదువుకొని భవిష్యత్తుకు మంచి బాట వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.నాగవాణి మాట్లాడుతూ బాగా చదువుకోవాలని చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకున్న వాళ్లు కూడా బాగా వృద్ధి చెందారని తెలిపారు. అమ్మాయిలు దీనిలో తక్కువ కాదని,ఒక లక్ష్యాన్ని పెట్టుకొని చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చయ్య, హెచ్ఎం ప్రభాకర్,ఏసిజిఈ శ్రీరాములుగారు,డిస్ట్రిక్ట్ జివిస్టి కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి, గ్రామ మాజి సర్పంచ్ పినాకపాణి, తరుణి సభ్యులు శ్రీదేవి,రమణయ్య,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదర్ రెడ్డి, సంజయ్,ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిఅనపర్తి మండల అధ్యక్షునిగా కర్రి బుల్లిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక




నిజం న్యూస్ అనపర్తి తూర్పుగోదావరి జిల్లాఅనపర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్ష, ప్రతినిధి ఎన్నికలను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రిటర్నింగ్ అధికారి నర్సిపల్లి హారిక ఆధ్వర్యంలో నిర్వహించారు .అనపర్తి మండల బిజెపి సంస్థగత ఎన్నికలలో అనపర్తి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు కర్రి బుల్లిరెడ్డిని మండల బిజెపి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కర్రి బుల్లిరెడ్డిని మ్మెల్యేనల్లమిల్లిరామకృష్ణారెడ్డి,రిటర్నింగ్ అధికారి నర్సిపల్లి హారిక, అనపర్తి మండలం బిజెపి నాయకులు సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిపరు ఈ కార్యక్రమంలో అనపర్తి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా 15వ క్రీస్మస్ సెలబ్రేషన్స్



నిజం న్యూస్ బిక్కవోలు,డిసెంబర్:27తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శుక్రవారం నాడు జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా 15వ యూత్ క్రీస్మస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు.యూత్ క్రీస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీస్మస్ కేకను పాస్టర్ డాక్టర్ రెవ.ఎమ్ ఆశీర్వాదం కట్ చేశారు . యూత్ సభ్యులు అందరికీ క్రీస్మస్ శూభాకాంక్షలు తెలిపారు. క్రీస్మస్ సందేశం రెవ. ఎమ్ ఆశీర్వాదం అందించారు. చిన్న పిల్లలు క్రీస్మస్ వాక్యాలు, డాన్స్ లు,కేండీల్ సర్వీస్ . క్రీస్మస్ స్కిట్ తెర మీద వేశారు.చిన్నారులు క్రీస్మస్ తాత వేషధారణ తో , మరియు ఏసుక్రీస్తు జననం యొక్క పశువుల పాక , క్రిస్మస్ ట్రీ ,స్టార్, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బ్రదర్ క్రీస్ .ఉదయ్ సంగీతం అందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవ. ఎమ్ విజయకుమార్,రెవ.కె. జాన్. ,రెవ ,సీహెచ్. అగస్టీన్ జాన్ హైడ్ గ్రామ సర్పంచ్ బుంగ రామారావు క్రీస్మస్ శూభాలు తెలియజేశారు. ఈ కార్యక్రమనీ జై భీమ్ యూత్ సభ్యులు,సంఘ పెద్దలు, ఎంప్లాయిస్ సహకారంతో ఘనంగా నిర్వహించారు . అధీక సంఖ్యలో క్రైస్తవ భక్తులు పోల్గన్నారు.15వ జై భీమ్ యూత్ క్రీస్మస్ వేడుకలు ఘనంగా ముగిశాయి.

## బ్రెయిన్ స్ట్రోక్ తో కాంగ్రెస్ కార్యకర్త రాంపల్లి రవి మృతి



తొర్రూరు డిసెంబర్ 28(నిజం చెప్పుతాం) డివిజన్ కేంద్రంలోని 1వ వార్డుకు చెందిన కాంగ్రెస్ మండల నాయకుడు రాంపల్లి రవి బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు.పట్టణానికి చెందిన రవి గురువారం స్వగ్రామమైన ఏడునూతుల గ్రామానికి వెళ్లి వరి నాటు వేయించాడు. పనిచేస్తుండగానే అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యాడు. స్థానికులు గుర్తించి అతడిని హుటాహుటిన తొర్రూరు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ కు తరలించగా హైదరాబాదుకు తీసుకువెళ్లాలని వైద్యులు సూచించారు.అప్పటికే అపస్మారక స్థితికి చేరిన రవిని హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తుండగా శుక్రవారం రాత్రి మృతి చెందాడు.మృతుడు రవి హర్ష ఆప్టికల్స్ నిర్వహించడంతోపాటు ప్రాథమిక వైద్యునిగా (ఆర్.ఎం.పి) మండల ప్రజలకు సేవలందిస్తున్నాడు. అందరితో కలివిడిగా,స్నేహ భావంతో మెలిగే రవి అకాల మృతిని స్థానికులు స్నేహితులు శ్రేయోభిలాషులు జీర్ణించుకోలేకపోయారు.కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొనేవాడు.కాంగ్రెస్ పటిష్టతకు తన వంతు కృషి చేశాడు.కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడిగా ఇప్పటివరకు పనిచేశాడు.ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు స్నేహితులు, అభిమానులు భారీగా తరలివచ్చి ఘన నివాళి అర్పించారు. మృతునికి భార్య రజిత, కుమారుడు హర్షవర్ధన్ (సన్నీ), కుమార్తె సహస్ర (సోనీ) లు ఉన్నారు.బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాల మహానాడు సంఘం నాయకులు, ఆర్ఎంపి లు సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.రవి మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# “బేటి బచావో - బేటి పడావో “ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి






నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి డిశంబర్ 28 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలో “బేటి బచావో - బేటి పడావో “ అవగాహన కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు ముందుగా ఆర్థికవేత్త మాజీ పీఎం మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించి సంతాపంతెలియజేశారు మన్మోహన్ సింగ్ అంత్యక్రియలో పాల్గొనేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం ఏడు రోజులు పాటు సంతాపదినాలు ప్రకటించడం వల్ల ఈ కార్యక్రమం వాయిదా వేద్దామన్నప్పటికీ ఇప్పటికే అనేక కారణాల వల్ల ఈ కార్యక్రమాన్ని మూడుసార్లు వాయిదా పడిందని ఈ కార్యక్రమం గురించి అంగనవాడి కార్యకర్తలు టీచర్లు అందరికీ సమాచారం అందించడం వల్ల తప్పనిసరి పరిస్థితుల్లో ఈ కార్యక్రమం జరిపిస్తున్నామని తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతంలో బాలికల, స్త్రీల,గర్భిణీల సంరక్షణమన ప్రాంతంలో బాగానే జరుగుతున్న విషయం మనకు అందరికీ తెలుసని కానీ దక్షిణ భారతదేశంలో అదేవిధంగా కొన్ని వెనుకబడిన రాష్ట్రాల్లో ఇది చాలా తీవ్రమైన సమస్యని ఇటువంటి సమస్య ఉండడం, గర్భిణీలకు సరైన పోషకాహారం లేకపోవడం బాలికలకు, చిన్న పిల్లలకు సరైన పోషకాహారంలేకపోవడం, ముఖ్యంగా గర్భిణీలలో బాలింతల్లో చిన్నపిల్లల్లో రక్తహీనత ఉండటం ఆ రక్తహీనతవల్ల అనేక వ్యాధులు వచ్చేప్రమాదం ఉండడం వీటినన్నిటిని నివారించాలంటే పోషకాహారం ఆహారం అందరికీ అందాలనే నినాదంతో రెండువేలోసంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఈ అంగన్వాడి వ్యవస్థకు రూపకల్పన చేయడం జరిగిందని అప్పటినుండి ఈ వ్యవస్థ కొనసాగుతుందని అయినా కూడా స్త్రీలలో రక్తహీనత అనేదిసర్వసాధారణంగా ఉండే విషయం కింద జరుగుతుందని రక్తహీనతవల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని మనకు సంపూర్ణ అవగాహన లేక కొంత అవగాహన ఉన్న నిర్లక్ష్యంతో కొంత అనారోగ్య సమస్యలను మన చేతులారా కొన్ని తెచ్చుకునే పరిస్థితి ఏర్పడుతుందని అంగన్వాడీ కార్యకర్తలు ఎవరైతే ఉన్నారో వారు పోషకాహారంఆహారం తీసుకోపోవడంవల్ల, రక్తహీనత వల్ల వచ్చే సమస్యలను ముఖ్యంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించవలసిన అవసరం మీ అందరి పైన ఉందని తెలియజేశారు. ముఖ్యంగా గర్భిణీలు గర్భం దాల్చిన నుండి అనేక రకాల మందులు వాడడం వల్ల పుట్టే పిల్లల్లోను,వాలలోను అనేక రకాల ప్రాబ్లమ్స్ వస్తున్నాయని సాధ్యమైనంతవరకు ఈ తొమ్మిది మందులు వాడకుండా భార్యాభర్తల అన్యోన్యంగా ఉంటూ, పోషకాహారం తీసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంటే ఈ సమస్యల నుండి బయటపడచ్చని తెలియజేశారు. అనంతరం బిక్కవోలు సూర్య తేజ స్కూల్ నుండి పోనీరెడ్డి శుభనందిత అనే అమ్మాయి ఆగస్టు 15 రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆహ్వానం మేరకు ఎర్రకోటకు వెళ్లిన తర్వాత గుజరాత్ లో నరేంద్ర మోడీ చదువుకున్న స్కూల్లో జరిగిన ఒకప్రోగ్రాంలో ప్రేరణ అనే అంశం గురించి వివరించిన విద్యార్థిని అభినందించి సత్కరించారు అనంతరం గర్భిణీ స్త్రీలకు “సామూహిక శ్రీమంతాలు” నిర్వహించి, బేటి బచావో - బేటి పడావో కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారుఈ కార్యక్రమంలోబిక్కవోలు మండల అధికారులు, అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు,తెలుగు మహిళలు, బలభద్రపురం గ్రామ ఎన్డీఏనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హమాలి యూనియన్ సంఘముగౌరవ అధ్యక్షురాలుగా :గుడిసె ఆది కృష్ణమ్మ ఎన్నిక




### - శాసనసభ్యులు సహకారంతో సమస్యలు పరిష్కరిస్తా.

ఆదోని డిసెంబర్ 28 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్)మునిసిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డు సమీపాన ఉన్నటువంటి సెంట్రల్ వేరే హౌస్ బియ్యం గోదాం హమాలి యూనియన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది కమిటీ కి తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మను హమాలీ సంఘం గౌరవఅధ్యక్షలుగాను మరియు అధ్యక్షులు గా కృష్ణను కార్యదర్శిగా అంజి ఉపాధ్యక్షులుగా జి కృష్ణప్ప ను సహాయ కార్యదర్శిగా మారెప్ప కోశాధికారిగా దానప్ప సలహాదారులుగా ఎన్ ఉరుకుందు రమేష్ లను నూతన కమిటీగా ఎన్నుకున్నారు అనంతరం నూతన అధ్యక్షులు కార్యదర్శులను శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ సన్మానించార ఈ సందర్భంగా గుడిసె అది కృష్ణమ్మ మాట్లాడుతూ దాదాపుగా 50 సంవత్సరాలుగా పట్టణ నడిబడ్డులో ఉన్నటువంటి సెంట్రల్ వేరే హౌస్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉన్నదని ఇందులో కూలి పని చేస్తూ నివాసమున్నటువంటి నిరుపేద హమాలీల కడుపు కొట్టేందుకు గత వైస్సార్ ప్రభుత్వం లో సెంట్రల్ వేరే హౌస్ బియ్యం రాకుండా కొంతమందివైస్సార్ నాయకులకు కాంట్రాక్ట్ ఒప్పందంకుదుర్చుకున్న అప్పటి వైయస్సార్ ప్రభుత్వం నాయకులు నిరుపేద హమాలీల కడుపు కొట్టేందుకు కుట్ర పన్నారు ఇందులో భాగంగానే బియ్యం రవాణా అక్కడ గోదాంలకు మార్చడం జరిగినది ఇన్ని సంవత్సరాలు లేకుండా రక్షణ ఇప్పుడే వచ్చిందా ఆదోని నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి ఆదోని సెంట్రల్ గోదాం హమాలీల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో కేబి రాము రమేష్ నరసింహ లు మల్లి కార్జున ఉరుకుందు బీమన్న ఈరన్న రాము సి.అంజి బి రమేష్ ముని తదితరులు పాలుగోన్నారు

# విద్యార్థులు ఎటువంటి ఆకర్షణలకు లోనవ్వకుండా ఏకాగ్రతతో చదవాలి

### - బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 28 :-.యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఫెడరేషన్ ( యూ పి ఈ ఐ ఎఫ్ ) ఆధ్వర్యంలో ఈరోజు పదో తరగతి విద్యార్థులకు కాకినాడ కుళాయి చెరువు ప్రాంగణం రాగిరెడ్డి కళాక్షేత్రంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించిన ప్రముఖ ప్రవచనకర్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుడు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు .విద్యార్థులు పరీక్షల సమయంలో ఎటువంటి ఆకర్షణలకు లోనవ్వకూడదని తల్లిదండ్రుల పట్ల గౌరవభావంతో మెలుగుతూ వారి కర్తవ్యాన్ని వారు నిర్వహించాలి అని వచ్చే పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని విద్యార్థులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో ఎమ్ ఎస్ నారాయణ జూనియర్ కాలేజ్ వారు రూపొందించిన పదో తరగతి ప్రశ్నాపత్రాల బుక్ లెట్ ను చాగంటి కోటేశ్వరరావు గారు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారుకార్యక్రమానికి నగరంలో ఉన్నటువంటి పలు పాఠశాల విద్యార్థులు 1400 మంది హాజరు కాగా



ఫెడరేషన్ చైర్మన్ దాసరి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ యర్రంశెట్టి సురేష్, సెక్రెటరీ సుజ్ఞాన్, ఫెడరేషన్ ఫౌండర్ స్టేట్ లీగల్ అడ్వైజర్




మతుకుమిల్లి శ్రీవిజయ్ మరియు ఇతర కరస్పాండెంట్లు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధనుర్మాస వైకుంఠం.. లక్ష్మీనారాయణుల వైభవం





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 28:-సూర్యుడుమకరరాశిలోప్రవేశించే వరకు హైందవకుటుంబాల్లో సతీ సమేతంగా ధనుర్మాస వ్రతం చేయడం వలన జన్మ జన్మాంతరంగా ఏడుతరాల పాటు శ్రీలక్ష్మీనారాయణుల వైకుంఠ భాగ్య సిద్దిపొందగలుగు తారని పురాణ ఇతిహాస గ్రంధాల్లోని ఆధ్యాత్మిక సారాంశాన్ని గణపతి పీఠం తెలియజేసింది. ధనుర్మాసం ప్రార్థనకు అనువైన దివ్యమాస మని ప్రతి కుటుంబం పిల్లా పాపలతో వైష్ణవ ఆలయాలు సందర్శించడంవల్ల శుభఫలితాలు సుప్రభాత సంధ్య వేళల్లో దీపం వెలిగించడం వల్ల లక్ష్మీదేవి వైభవం గృహప్రవేశం చేస్తుందని పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. శనివారం ఉదయం సుప్రభాత వేళలో సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధిలోని స్వయంభూ భోగిగణపతి పీఠంలో శ్రీవారి 65వ జపయజ్ఞ పారాయణ జరిగింది. గరుడవాహన లక్ష్మీ నారాయణులకు వ్రత యజ్ఞంలో పాల్గొన్న దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవారి 108 వారాల వ్రతపూజ అనంతరం పీఠం ఆధ్వర్యంలో తిరుమల బస్సుయాత్ర కోల సంబరం భారీ అన్నసమారాధన జరుగుతాయని శ్రీవారి సేవా సమాజం ప్రకటించింది. దంపతుల తాంబూలాలు ప్రదానం చేసారు.

# న్యూ ఇయర్ విషెస్ పేరుతో సైబర్ నేరగాళ్ల కొత్త ప్లాన్

### - బుట్టలో పడితే బిస్కట్ అవుతారు!

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 28 :-సజ్జనార్ అబౌట్ న్యూ ఇయర్ విషెస్ ఫ్రాడ్, నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ లింకులు పంపి మీ బ్యాంక్ ఖాతా ఖాళీ చేసే అవకాశం ఉందని ప్రజలను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అప్రమత్తం చేశారుసైబర్ క్రైమ్ విత్ న్యూ ఇయర్ 2025 విషెస్ హైదరాబాద్. ‘నూతన సంవత్సర శుభాకాంక్షల’ పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్లాన్ వేశారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు అలర్ట్ చేశారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందని తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ (సజ్జనార్ ) హెచ్చరించారు.పొరపాటున లింక్ క్లిక్ చేస్తే అంతే సంగతిన్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో




సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ఫైల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుంది. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ఫైల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. జాగ్రత్త!!’ అని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ రాష్ట్ర ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి అప్రమత్తం చేశారు.

# అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని 30న వామపక్షాల ఆందోళనలు...

### - జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో ధర్నాలు జయప్రదానికి పిలుపు..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 28:-..బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ పట్ల అనుచితంగా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 30 న వామపక్షాల దేశవ్యాప్త నిరసనలో భాగంగా కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపు ఇచ్చారు.శనివారం ఉదయం కాకినాడ సుందరయ్య భవన్ లో సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ నాయకులు ఎం.దుర్గా ప్రసాద్ అధ్యకతన జిల్లా వామపక్షాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె. బోడకొండ, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజుబాబు తదితరులు మాట్లాడుతూ పార్లమెంటు లో అంబేద్కర్ పట్ల అమిత్ షా వ్యాఖ్యలను



తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ అభిమానులను, ప్రజాస్వామిక వాదులను అవమానపరిచే విధంగా అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలతో రాజ్యాంగం పట్ల బిజెపి వైఖరి ఏమిటో దేశప్రజలకు మరోసారి అర్థమైందన్నారు. ప్రధానమంత్రి మోడి కూడా అమిత్ షా ను వెనకేసుకు రావడం శోచనీయమన్నారు. అమిత్ షా దేశప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. పార్లమెంట్ అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. 30 వ తేదీ జిల్లా కేంద్రం, డివిజన్ కేంద్రాలు, మండల కేంద్రాల్లో వామపక్షాలు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో అంబేద్కర్ అభిమానులు, ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని కోరుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 1 గం వరకు నిరసన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు కొల్లి రవి, రైతు కూలీ సంఘం నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వ శేషబాబ్జీ, ఎం. రాజశేఖర్, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ సాయి మహిళా మీటింగ్...




గండిపేట్, డిసెంబర్ 28 (నిజం చెపుతాం): మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని బిజెపి మహిళ రాష్ట్ర నాయకురాలు ఉమారాణి తెలిపారు. రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు బూత్ స్థాయిలో మహిళలను యాక్టివ్ చేయడానికి లంగర్ హౌస్ గోల్కొండ డివిజన్లోని మహిళలతో లంగర్ హౌస్ శిశు మందిర్ లో శనివారం సమావేశం నిర్వహించారు. బూతు స్థాయి అధ్యక్షులతోపాటు డివిజన్ అధ్యక్షులను కూడా మహిళలను ఏర్పాటు చేస్తున్నట్లు అందుకోసం ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంగర్ హౌస్ గోల్కొండ డివిజన్ల మహిళలు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ సెంచరీ... తెలుగబ్బాయి నితీశ్‌కు శుభాభినందనలు: జగన్

### - మెల్బోర్న్ టెస్టులో నితీశ్ కుమార్ రెడ్డి సూపర్ సెంచరీ
### - జట్టు కష్టాల్లో ఉన్న వేళ ఆపద్బాంధవుడిలా ఆడిన తెలుగుతేజం
### - ట్వీట్ చేసిన వైసీపీ అధినేత జగన్

మెల్బోర్న్ టెస్టులో వీరోచిత శతకంతో ఎక్కడ చూసినా యువ ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి పేరు మార్మోగుతోంది. టీమిండియా కష్టాల్లో ఉన్నప్పుడు బరిలో దిగిన నితీశ్... తిరుగులేని టెక్నిక్, పట్టుదలతో సెంచరీ సాధించిన వైనం ప్రముఖులను సైతం ఆకట్టుకుంది. టెస్టుల్లో తొలి సెంచరీ సాధించిన నితీశ్ రెడ్డిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తాజాగా, ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కూడా నితీశ్ సెంచరీపై స్పందించారు. “ఆస్ట్రేలియాతో బాక్సింగ్ డే టెస్టులో బ్రిలియంట్ సెంచరీ సాధించిన తెలుగబ్బాయి నితీశ్ కుమార్ రెడ్డికి శుభాభినందనలు. భారత జట్టు కష్టాల్లో ఉన్న వేళ, ఫాలో ఆన్ గండం పొంచి ఉన్న సమయంలో... జట్టు కోలుకోవడానికి తన వంతు కీలక పాత్ర పోషించాడు. ఇలాంటివే మరెన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్ లు ఆడేందుకు ఈ సెంచరీనే నాంది అనుకుంటున్నాను. మైదానంలో నితీశ్ తన విజయప్రస్థానాన్ని ఇలాగే కొనసాగించాలని, మరింత ఖ్యాతిని అందుకోవాలని



ఆకాంక్షిస్తున్నాను” అంటూ జగన్ తన సందేశంలో పేర్కొన్నారు.